నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 15-12-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:104 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

జగతి జనుల కెల్లప్పుడు
సుగతిని కలిగించునట్టి శోభామయమౌ
ప్రగతి పథమ్మును జూపగ
తగు రీతిన జరుపవలయు దత్త జయంతిన్ !!

(డిసెంబరు 15 దత్త జయంతి)

-రాధశ్రీ

అందుకే మన దేశం ప్రజాస్వామ్యానికి మాత..
-లోక్‌సభలో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:భారత దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్తు పూర్తయిన సందర్భంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ చేపట్టారు. శుక్ర, శనివారాల్లో ఈ చర్చ కొనసాగింది. శనివారం సాయంత్రం ప్రధాని నరేంద్రమోదీ చర్చకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశ గతమెంతో ఘనమైనదని చెప్పారు. 75 ఏళ్ల రాజ్యాంగ యాత్ర ఓ గొప్ప ప్రయాణమని అన్నారు.మన రాజ్యాంగ నిర్మాతల దీర్ఘకాలిక దృక్పథం, సహకారంతో మనం ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఇది సంబురాలు జరుపుకోవాల్సిన క్షణమని ప్రధాని చెప్పారు. ఈ రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు. రాజ్యాంగ రూపకల్పన చేసిన రాజ్యాంగ నిర్మాతలతోపాటు దేశంలోని లక్షలాది మంది పౌరులకు తాను గౌరవపూర్వకంగా నమస్కరిస్తున్నానని అన్నారు.

విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం.. మంత్రులు

-ఎంజేపీ లో డైట్ ప్రారంభించిన మంత్రులు
-విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం
-అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రులు దామోదర, దుద్దిళ్ల
-ఘన స్వాగతం పలికిన ఎమెల్యే జీఎస్ఆర్

వరంగల్, డిసెంబర్ 14:విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందించడమే ప్రజాప్రభుత్వం లక్ష్యమని, ప్రజా ప్రభుత్వంలో డైట్ చార్జీలు పెంచడం

అభినందనీయమని మంత్రులు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనకు వచ్చిన మంత్రులకు రేగొండ మండలం రామన్నగూడెం హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖారే ఘన స్వాగతం పలికారు.

అనంతరం భగీర్తిపేట స్టేజి వద్ద బుద్దారం ? కొడవటంచ రహదారి వసులను రూ.50కోట్లతో ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గాంధీనగర్ మహాత్మ జ్యోతి భా పూలే గురుకులంలో నూతన డైట్ ఛార్జీల పెంపును మంత్రులు లాంఛనంగా ప్రారంభించి అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి గురుకులంలో ఏర్పాటు చేసిన సభలో ప్రజలను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఆయుష్ కళాశాలను ప్రారంభించి, రూ.26కోట్లతో నర్సింగ్ కళాశాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా జనరల్ ఆస్పత్రిలో రూ.7 కోట్లతో 3వ అంతస్తు, మౌలిక వసతులను ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవ సంబరాల బహిరంగ సభలో వారు పాల్గొని ప్రసంగించారు.

బహుముఖ ప్రతిభా కేంద్రాలుగా గురుకులాలను తీర్చిదిద్దండి .

ఉపాధ్యాయులకు రేవంత్ రెడ్డి పిలుపు

-విద్యార్థులపై పెట్టేది పెట్టుబడే?
-విద్యార్థులపై పెట్టు డబ్బు ఖర్చుగా చూడవద్దు
-ప్రభుత్వ పాఠశాలలో మంచి బోధన సిబ్బంది ఉంది
-ఎందుకు ప్రైవేటు స్కూల్స్ తో పోటీ పడలేకపోతున్నాం
-గురుకులలో చదివిన ఎంతో మంది ఉన్నత స్థానాలలో ఉన్నారు.
-ఎందుకు నేడు ప్రమాణాలు దిగజారుతున్నాయి
-ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆత్మవిమర్శ చేసుకోండి
-బహుముఖ ప్రతిభకు కేంద్రాలుగా గురుకులాలను తీర్చిదిద్దండి
-ప్రభుత్వ విద్యా సంస్థల పట్ల ప్రజలలో విశ్వాసం పెంచండి
-చిలుకూరు గురుకులంలో రేవంత్ రెడ్డి హిత వచనాలు

హైదరాబాద్, డిసెంబర్ 14: విద్యారంగం పై పెట్టే డబ్బులు ఖర్చు కాదని.. అది వారిపై పెట్టే పెట్టుబడి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ను ప్రారంభించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు, హాస్టళ్లలో ఒకే విధమైన మెనూ అమలు చేస్తున్నారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త మెనూ రూపొందించింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు.

అనంతరం విద్యార్థులను ద్దేశించి ప్రసంగిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి. ప్రభుత్వ స్కూళ్లలో విద్యా ప్రమాణాలు పెంచుతామన్నారు. గురుకులాల వ్యవస్థను వీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఇటీవలే డైట్ ఛార్జీలు పెంచారన్నారు. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని చెప్పారు. పాఠశాలల్లోని విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు బాగున్నాయని చెప్పారు. విద్యార్థులకు ఆరు నెలల తరువాత పుస్తకాలు ఇస్తే ఏం ప్రయోజనమని అంటూ తమ ప్రభుత్వంలో స్కూల్ ప్రారంభమైన మొదటి రోజే పుస్తకాలు అందజేస్తున్నట్టు తెలిపారు.

గురుకులాల్లో చదివిన ఓ విద్యార్థి చనిపోవడం చాలా బాధాకరం అని తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలని తమ ప్రయత్నమని చెప్పారు రేవంత్ రెడ్డి. టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం, మాజీ డీజీపీ మహేందర్రెడ్డి ఒకప్పటి గురుకులాల విద్యార్థులే అని చెప్పారు. వాటిలో చదివి ఎందరో ఉన్నతస్థాయికి వెళ్లారన్నారు. రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకున్న వాళ్లు ఎంతో మంది గొప్పగా రాణించారన్నారు..

ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలలో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని అంటూ దానికి అనుగుణంగా విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, విద్యా ప్రమాణాలు పెంచాలన్న దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నామన్నారు రేవంత్ రెడ్డి. డైట్, కాస్మోటిక్, మౌలిక వసతులకు గత ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని ఎత్తి పొడిచారు. కాని తమ ప్రజా ప్రభుత్వం అని నిరూపించేందుకు సింగిల్ స్ట్రోక్ లో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామన్నారు. పెరిగిన ధరలు,

విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ 200 శాతం పెంచామని తెలిపారు.

రాష్ట్రంలోని 26వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23లక్షలు విద్యార్థులు చదువుకుంటున్నారని, అలాగే 11వేల ప్రయివేటుశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు ఉన్నారనన్నారు. ప్రయివేట్ స్కూల్స్ లో చదువు చెప్పేవారికి ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే ఎక్కువ అర్హత ఉందా? అని ప్రశించారు రేవంత్ . అర్హత కలిగిన, నిష్ణాతులైన ఉపాధ్యాయం వర్గం ఉన్నప్పటికీ మనం మల్టీ టాలెంటెడ్ స్టూడెంట్స్ ను ఎందుకు తయారు చేయలేకపోతున్నామని అన్నారు.. ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఈ విషయంపై ఆలోచన చేయాలని కోరారు.

శ్రీమంతుడుకి , పేదవాడికి వారి పిల్లల పట్ల ఒకే రకమైన ప్రేమ ఉంటుందని అంటూ మనల్ని నమ్మి వాళ్లు ప్రభుత్వం హాస్టళ్లకు పంపితే మనం ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు ముఖ్యమంత్రి. గురుకుల పాఠశాలలో మరణాల వంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందదన్నారు..

ఇక విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించామని చెప్పారు రేవంత్.. కుట్టు పనికి ఇచ్చే రుసుం రూ.25 నుంచి రూ.75 కు పెంచామన్నారు.. అలాగే ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇక వారంలో రెండు,మూడు రోజులు రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు..

విద్యాసంస్థల నుంచి బయటకు వస్తున్న విద్యార్థులలో నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగ సమస్య పెరుగుతోందని అభిప్రాయపడ్డారు ముఖ్యమంత్రి.. దీనిని అధిగమించేందుకు రాష్ట్రంలో 75 ఐటీఐ లను టాటా సంస్థతో కలిసి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయనున్నామన్నారు.. దీంతో పాటుగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ దేశానికే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుతామని అన్నారు..

2028 ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించిన వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో నిఖత్ జరీన్, సిరాజ్ లాంటి వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు.. విద్యార్థులలో ఉన్న క్రీడా ప్రతిభను కూడా వ్యాయమ ఉపాధ్యాయులు గుర్తించి వారిని పొత్సహించాలని కోరారు.

ఇక సమావేశం ముగిసిన అనంతరం రేవంత్ రెడ్డి విద్యార్థులతో కలసి భోజనం చేశారు.

గురుకులాల బాటలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు గురుకులాలను సందర్శించారు. ఖమ్మం జిల్లా బోనకల్ పాఠశాలలో కామన్ డైట్ మెనూను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. పేక్పేట గురుకుల పాఠశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. తరగతి గదిలో డిజిటల్ బోర్డు పనితీరును పరిశీలించారు. సికింద్రాబాద్ మహేంద్రహిల్స్లోలో గురుకుల పాఠశాలను మంత్రి ఉత్తమక్కుమార్ రెడ్డి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల, కళాశాలల్లో విద్యా బోధన, సమస్యలపై మంత్రి ఆరా తీశారు.

ఛలో ఢిల్లీ రైతులపై టియర్ గ్యాస్.. ఉద్రిక్తత ..

న్యూఢిల్లీ, డిసెంబర్ 14: కనీస మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు పలు డిమాండ్ల సాధనే లక్ష్యంగా రైతులు శనివారం పునఃప్రారంభించిన 'ఛలో ఢిల్లీ' ర్యాలీలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. రైతుల పాద యాత్రను భద్రతా సిబ్బంది అనుమతించలేదు. హర్యానా-పంజాబ్ సరిహద్దులో రైతులను చెదరగొట్టేందుకు హర్యానా పోలీసులు టియర్ గ్యాస్, వాటర్ ఫిరంగులను ప్రయోగించారు. ఈ పాదయాత్రలో 101 మంది రైతులు పాల్గొనగా దాదాపు 10 మంది రైతులు గాయపడ్డారు. దీంతో మరోసారి 'ఛలో ఢిల్లీ' యాత్రను నిలిపివేస్తూ రైతులు నిర్ణయించుకున్నారు.

కాగా, కాంగ్రెస్ నేత, మాజీ రెజ్లర్ బజరంగ్ పునియా శంభు సరిహద్దులో రైతులను కలిసి మాట్లాడారు. రైతులను అడ్డుకోవడం లేదని చెబుతూనే బాష్పవాయువు ప్రయోగిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. శంభు సరిహద్దును పాకిస్థాన్ సరిహద్దులా వ్యవహరిస్తున్నారని, రైతు నేతలు ఢిల్లీ వెళ్లి నిరసన తెలిపేందుకు అనుమతి తీసుకోవాలా అని ప్రశ్నించారు.

16న లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

-16న ప్రవేశపెట్టే చాన్స్ 129వ రాజ్యాంగ సవరణ కింద బిల్లు
-కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ
-జమిలి ఎన్నికలకు ప్రతిపాదనలు చేసిన కోవింద్ కమిటీ
-ఇప్పటికే ఆమోదించిన కేంద్ర కేబినెట్
-జమిలికి నో చెబుతున్న విపక్ష పార్టీలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14: ఒకే దేశం - ఒకే ఎన్నికలు.. బిల్లు ఈ నెల 16న లోక్‌సభ ముందుకు రానుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెడుతున్నారు. దీంతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2024ను కూడా మేఘ్?వాల్ ప్రవేశపెట్టనున్నారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే రాజ్యాంగ సవరణ బిల్లుకు ఈ నెల 12న కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాలను అసెంబ్లీలతో అనుసంధానించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లు సహా రెండు ముసాయిదా చట్టాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో జమిలి ఎన్నికల అమలులో ఓ కీలక ముందడుగు పడినట్లు అయింది. అయితే.. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం లోక్‌సభ, అసెంబ్లీల ఏకకాల ఎన్నికలపై మాత్రమే దృష్టి సారించింది. స్థానిక సంస్థలు ఎన్నికలకు సంబంధించి ప్రస్తుతానికి దూరంగా ఉండాలని కేబినెట్ నిర్ణయించింది.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న జమిలి ఎన్నికలను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇది సమాఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టు అని ఘాటుగా విమర్శిస్తున్నాయి. దీనిపై స్పందించిన కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ దిగ్విజయ్? సింగ్ ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. "ఒకవేళ ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల్లో కూలిపోయినా లేదా మెజారిటీ కోల్పోతే- ఆ రాష్ట్రం, ప్రభుత్వం లేకుండా మిగతా నాలుగున్నర సంవత్సరాలు ఉంటుందా.. అది ఈ దేశంలో సాధ్యం కాదు. ఇప్పటివరకు ప్రభుత్వాలు తమ ఐదేళ్ల కాలాన్ని ఉపయోగించుకున్నాయి. కానీ, ఇక ముందు కొన్ని ప్రభుత్వాలు రెండున్నరేళ్లకు, కొన్ని చోట్ల మూడేళ్లకు కూలిపోతాయి. ఆరు నెలల కన్నా ఎక్కువ సమయం ఏ రాష్ట్రంలోనూ ఎన్నికలు వాయిదా వేయకూడదు." అని పేర్కొన్నారు. జమిలి ఎన్నికల బిల్లు ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని, దాన్ని జాయింట్ పార్లమెంటరీ కమిటీ- జేపీసీకి పంపించాలని మరో కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.

జిమిలి ఎన్నికల బిల్లును జేపీసీకి సిఫారసు చేయాలి. అక్కడి దీనిపై చర్చలు జరుగుతాయి. ఈ బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నట్లు గతేడాదే మా పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాజీ రాష్ట్రపతి రామ్?నాథ్ కోవింగ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీకి రాసిన లేఖలో స్పష్టం చేశారు.. అని జైరాం రమేశ్ తెలిపారు.

చంచల్‌గూడ జైలు నుంచి అల్లు అర్జున్ శనివారం విడుదల

హైదరాబాద్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: చంచల్‌గూడ జైలు నుంచి నటుడు అల్లు అర్జున్ శనివారం ఉదయం విడుదలయ్యారు. చంచల్‌గూడ జైలు వెనుక గేటు నుంచి అల్లు అర్జున్‌ను అధికారులు పంపించారు. ఎస్కార్ట్ వాహనం ద్వారా నివాసానికి అర్జున్‌ను పోలీసులు పంపించారు.

సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి చెందడంతో శుక్రవారం సాయంత్రం అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

నాంపల్లి కోర్టు అల్లు అర్జున్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది. అర్జున్‌కు మధ్యంతర బెయిల్ హైకోర్టు ఇచ్చింది. మధ్యంత బెయిల్ వచ్చినా కూడా రాత్రంతా ఆయన జైలులోనే ఉన్నారు. ప్రక్రియ ఆలస్యం కావడంతో శనివారం ఉదయం జైలు నుంచి విడుదలయ్యారు.

అల్లు అర్జున్ చూసి భావోద్వేగానికి గురైన మేనత్త సురేఖ వీడియోతో

జూబ్లీ హిల్స్ లోని అల్లు అర్జున్ ఇంటికి చిరంజీవి సతీమణి, మేనత్త సురేఖ నేటి ఉదయం వచ్చారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ చూసి ఎమోషనల్ కు గురయ్యారు.. మేనత్తను అప్యాయంగా పలకించిన అర్జున్ ఆమెను హగ్ చేసుకున్నారు.. ఇరువురు కొంత సేపు జరిగిన విషయాలపై మాట్లాడుకున్నారు.. అనంతరం అల్లు అర్జున్ తన ఇంటిలోకి తీసుకెళ్లారు.. ఇక నేడు

మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ రావు, దర్శకులు హరీష్ శంకర్ ,హీరో రానా దగ్గుపాటి, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్..ఆర్, నారాయణ మూర్తి, అక్కినేని నాగ చైతన్య తదితరులు అల్లు అర్జున్ ను కలిసి తన సంఘీభావం ప్రకటించారు.

గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం

హైదరాబాద్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్): తెలంగాణలో జరగనున్న గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేపు, ఎల్లుండి గ్రూప్ 2 పరీక్షలు జరుగుతాయని.. అభ్యర్థులు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై నమ్మకం ఉంచి పరీక్షలు రాయండని ఆయన చెప్పారు. ఎవరి ఓఎంఆర్ షీట్ వారికే ఉంటుందని.. ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ తప్పనిసరని టీజీపీఎస్సీ ఛైర్మన్ తెలిపారు. ఈసారి త్వరగానే ఫలితాలు ఇస్తామని అన్నారు. మొత్తం 1,368 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కాగా.. 783 గ్రూప్-2 సర్వీసుల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయగా 5,51,943 మంది అప్లై చేసుకున్నారు. ఒక్కో పేపరుకు 150 మార్కుల చొప్పున నాలుగు పేపర్లు 600 మార్కులకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఉదయం 10-12 .30, మధ్యాహ్నం 3- 5.30గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి.

త్వరలో శుభవార్త వినిపిస్తా.. ఎస్సీలతో రేవంత్

హైదరాబాద్, డిసెంబర్ 14:ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ అనుకూలమని, ఎవరికీ ఇబ్బంది లేకుండా వర్గీకరణ ప్రక్రియను చేపడతామన్నారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన గ్లోబల్ మాదిగ డే-2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ ద్వారా ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరిని ఖర్గే వెల్లడించారన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇవ్వడంలో తమ ప్రభుత్వం కీలక పాత్రను పోషించిందన్నారు. పెండింగ్ లో ఉన్న మాదిగ ఉపకులాల కేసులో బలమైన వాదనలు వినిపించేలా మంత్రి దామోదర రాజనర్సింహా నేతృత్వంలో న్యాయవాదులను నియమించామని చెప్పారు.

ఎస్సీ వర్గీకరణపై కమిషన్ మరో వారం రోజుల్లో నివేదిక ఇచ్చే అవకాశముందన్నారు. ఈ నివేదిక ఆధారంగా ఇబ్బందులు లేకుండా వర్గీకరణ ప్రక్రియను చేపడతామన్నారు. రాజకీయ, అధికార నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఓయూ వీసీగా తొలిసారి మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించినట్లు చెప్పారు.

ఎక్కడికి పారిపోలేదు.. ఇంటిలోనే ఉన్నా-మోహన్ బాబు

హైదరాబాద్, డిసెంబర్ 14:తాను ఎక్కడికి పారిపోలేదని, తన ఇంటిలోనే ఉన్నానని నటుడు మోహన్ బాబు ప్రకటించారు. కొన్ని మీడియాతో తాను పారిపోయినట్లు వస్తున్న వార్తలపై ఆయన నేడు క్లారిటీ ఇచ్చారు.. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు..జర్నలిస్టులపై దాడి కేసులో జరుగుతున్న పరిణామాలను వక్రీకరిస్తున్నారని, కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

ముందస్తు బెయిల్ కోసం తాను పెట్టుకున్న పిటిషన్ ను హైకోర్టు రిజెక్ట్ చేసిందని మీడియాలో వార్తలు వస్తున్నాయని చెబుతూ.. అవన్నీ తప్పుడు కథనాలని కొట్టిపారేశారు. కోర్టు తన బెయిల్ పిటిషన్ ను తిరస్కరించలేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తాను తన నివాసంలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్నానని మోహన్ బాబు తెలిపారు. నిజానిజాలు తెలుసుకుని, వాస్తవాలను మాత్రమే ప్రజలకు వెల్లడించాలని మీడియాకు మోహన్ బాబు విజ్ఞప్తి చేశారు.

"ఆపరేషన్ ట్రిడెంట్" దెబ్బకు తోక ముడిచిన పాక్ !

(16 డిసెంబర్ "విజయ్ దివస్" శుభ సందర్భంగా)

1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధంలో భారత త్రివిధ దళాలు గెలుపొందిన శుభ దినంగా 16 డిసెంబర్ రోజున దేశవ్యాప్తంగా "విజయ్ దివస్" వేడుకలను సగర్వంగా, ఘనంగా నిర్వహించుకోవడం ఒక ఆనవాయితీగా వస్తున్నది. బంగ్లాదేశ్ లేదా ఈస్ట్ పాకిస్థాన్ విముక్తి పోరాటంగా 03 డిసెంబర్ 1971న ప్రారంభమైన ఇండియా-పాకిస్థాన్ యుద్ధం13 రోజుల పాటు కొనసాగిన పిదప 16 డిసెంబర్ 1971 రోజున పాకిస్థాన్ ఓటమిని అంగీకరించడంతో బంగ్లాదేశ్ ఒక స్వతంత్ర దేశంగా ఆవిర్భవించడం, ఇండియా త్రివిధ దళాల దెబ్బకు పాకిస్థాన్ లొంగి పోవడం, భారత్‌తో పాటు బంగ్లాదేశ్‌లో విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది. నాటి నుండి ప్రతి ఏట మన త్రివిధ దళాల పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ నాటి యుద్ధంలో అమరులైన సైనికులకు నివాళులు అర్పించడం, గాయపడిన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేయడా సాంప్రదాయంగా వస్తున్నది.

ఈస్ట్ పాకిస్థాన్, వెస్ట్ పాకిస్థాన్‌లో మధ్య తారస్థాయికి చేరిన విభేదాలు:

1947లో స్వాతంత్ర్యం పొందిన తర్వాత జరిగిన తీవ్ర పరిణామాల్లో దేశం భారత్, పాకిస్థాన్ అనబడే రెండు ముక్కలుగా విభజించబడడం, విభజన తీవ్ర రక్తపు మరకలతో జరగడం చూసాం. విభజన తర్వాత నూతనంగా ఏర్పడిన పాకిస్థాన్‌లో ఈస్ట్ పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్), వెస్ట్ పాకిస్థాన్ (నేటి పాకిస్థాన్) అన రెండు ప్రాంతాలు చేరడం జరిగింది. వెస్ట్ పాకిస్థాన్ అణచివేత చర్యలతో ఈస్ట్ పాకిస్థాన్ లేదా బంగ్లాదేశ్ నలిగి పోవడం, రెండు ప్రాంతాల ప్రజల మధ్య తీవ్రమైన విభేదాలు పొడచూపడంతో రెండు ప్రాంతాల మధ్య తీవ్ర ఘర్షణలు కొనసాగడం జరిగింది. నాటి పాకిస్థానీ జనరల్ యేహ్యా ఖాన్ దుందుడుకు చర్యలు, బంగ్లాదేశీయులను అణిచివేత, మహిళల మానభంగాలు, అమానవీయ మారణహోమంతో రెండు పాకిస్థానీ ప్రాంతాల మధ్య యుద్ధ వాతావరణం పొడచూపడంతో బంగ్లాదేశ్ స్వతంత్రం కోసం యుద్ధం అనివార్యం అయ్యింది. ఈ పోరాటంలో బంగ్లాదేశ్ "ముక్తి బహిణి" దళాల భాగస్వామ్యం కూడా ప్రధానమైనదిగా పేర్కొనబడింది.

"ఆపరేషన్ ట్రిడెంట్" దెబ్బకు తోక ముడిచిన పాకిస్థాన్:

బంగ్లాదేశ్ ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా వెస్ట్ పాకిస్థాన్ ప్రభుత్వం పని చేయడంతో "బంగ్లాదేశ్ లేదా ఈస్ట్ పాకిస్థాన్"లో తమ స్వతంత్రం కోసం "బంగ్లా విముక్తి" పోరాటాలు ఎగిసిపడడం, దానికి నాటి ఇందిరాగాంధీ నేతృత్వపు భారత ప్రభుత్వం కూడా సహకరించడం గమనించాం. 03 డిసెంబర్ 1971 రోజున భారత్‌పై పాకిస్థానీ ఏయిర్ ఫోర్స్ దాడులు జరపడంతో ఇండియా, పాకిస్థాన్‌లో మధ్య యుద్ధం ప్రారంభం అయ్యింది. దీనికి బదులుగా భారత త్రివిధ దళాలు, ముఖ్యంగా భారత నావికా దళం 04 డిసెంబర్ 1971న నిర్వహించిన "ఆపరేషన్ ట్రిడెంట్" జవాబుతో కరాచీ పోర్ట్ నామరూపాలు లేకుండా పోవడంతో పాకిస్థాన్ బిత్తరపోవడం, భారత్ తన ప్రతాపాన్ని పాక్‌కు రుచి చూపడం గత ఘన చరిత్రగా నిలిచిపోయింది. 14 డిసెంబర్ 1971 రోజున ఈస్ట్ పాకిస్థాన్ గవర్నర్ ఇంటిపై భారత ఏయిర్ ఫోర్స్ దాడులు చేయడంతో ఖంగుతిన్న పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి బంగ్లాదేశ్ ఏర్పడడానికి అంగీకరించడం, 16 డిసెంబర్‌న పాకిస్థానీ జనరల్ ఏ ఏ కె నాజియా నేతృత్వంలో 93,000 పాకిస్థానీ సైన్యం లొంగి పోవడంతో, పాకిస్థానీ కంబందహస్తాల నుంచి బంగ్లాదేశ్ లేదా ఈస్ట్ పాకిస్థాన్ స్వేచ్ఛను పొందిన ఫలితంగా మరో కొత్త దేశంగా బంగ్లాదేశ్ ఆవిర్భవించడం జరిగిపోయింది.

ఇండో-పాక్ యుద్ధంలో ప్రాణ నష్టం:

భారత జనరల్ సామ్ మనేక్‌షా నేతృత్వంలో సాధించిన విజయంలో పాటు 3,000 మంది వరకు భారత సైనికులు ప్రాణాలు కోల్పోవడం, 9,851 మంది వరకు గాయపడడం విచారకరం. పాకిస్థాన్ సైన్యంలో 8,000లకు పైగా మరణాలు, 25,000ల వరకు సైనికులు గాయపడడం జరిగింది. తొమ్మిది నెలలుగా జరిగిన ఈస్ట్, వెస్ట్ పాకిస్థాన్ పోరాటంలో పాకిస్థానీ అనుకూల, వ్యతిరేక దళాల మధ్య జరిగిన పోరులో 3 లక్షల నుంచి 3 మిలియన్ల వరకు సాధారణ ప్రజలు/సైనికులు మరణించడం, అనేక మంది మహిళలు మానభంగం చేయబడడం లాంటి అమానవీయ ఘటనలు చోటు చేసుకోవడం వెస్ట్ పాకిస్థానీ ప్రభుత్వ పెద్దల ఫలితమే అని అర్థం చేసుకోవాలి.

భారత త్రివిధ దళాలు అర్జించి పెట్టిన ఈ ఘన విజయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏట 16 డిసెంబర్ రోజున "విజయ్ దివస్" నిర్వహించుకోవడం, ప్రాణత్యాగం చేసిన సైనికులకు నివాళులు అర్పించడం, గాయపడిన సైనికులకు చేయూతను అందించడం జరుగుతున్నది.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

బాలసాహిత్యం విశిష్టమైనది

హైదరాబాద్, డిసెంబర్ 14: తెలుగు సాహిత్యంలో బాల సాహిత్యం విశిష్టమైనదని, పిల్లలలో సృజన సామర్థ్యాన్ని పెంపొందించడానికి ,ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక చేస్తున్న నిరంతర సేవలు ప్రశంసనీయమని నిజామాబాద్ జిల్లా విద్యా శాఖ అధికారి పి అశోక్ అన్నారు. జిల్లా బాల్ భవన్ లో డిసెంబర్ 10 ,మంగళవారం నాడు జిల్లాస్థాయి కవితా పోటీల విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రధాన సభ, డాక్టర్ కాసర్ల నరేశ్ రావు అధ్యక్షత న వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ,బాల సాహిత్యంతో సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షించబడతాయి.. పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించబడతాయి..తద్వారా పిల్లలు మంచి పౌరులుగా తయారవుతారు..

బాల సాహిత్యం వల్ల పిల్లల్లో భావనా శక్తి పెంపొందిం చబడుతుంది..ఊహలతో కూడిన రచనలు చేసే పిల్లలు భవిష్యత్తులో ఆ ఊహలు నిజమయ్యేలాతమ జీవితాన్ని మలుచుకునే అవకాశం బాల సాహిత్యం వల్ల కలుగుతుంది.బాల సాహిత్యంతో పిల్లల్లో సృజనాత్మకత కూడా పెరుగుతుంది .. జిల్లా వ్యాప్తంగా బాలసాహిత్య వేదిక విద్యార్థులకు కార్యశాల నిర్వహించి పోటీలు పెట్టి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు . ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన హిందూ జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షులు డాక్టర్ కాసర్లను ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ శర్మను ,కార్యవర్గ సభ్యులైన డాక్టర్ శారద డాక్టర్ శ్రీమన్నారాయణ చార్య ,తంగుడిగి శ్రీనివాస్, కందకుర్తి ఆనంద్ ,వసంత లక్ష్మణ్ లను డిఈఓ అభినందించారు. అంతకుముందు బాల సాహిత్య వేదిక ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు కథా రచనలో మెలకువలు అనే అంశం మీద ప్రముఖ బాలసాహితీవేత్త డాక్టర్ వి ఆర్ శర్మ ప్రసంగించారు విద్యార్థులను రకరకాల ప్రశ్నలు వేస్తూ వారిలో నటన సృజన సృజనాత్మకతను పరిశీలిస్తూ విద్యార్థులకు కథారచనలో మంచి మార్గదర్శనాన్ని అందించారు. కవితా రచన మెలకువలను గరిపెల్లి అశోక్ వివరిస్తూ కవిత్వం రాయడం చాలా గొప్ప విషయమని విద్యార్థులు సృజనైక ఆలోచనలతో కవితలను రాసి తమల్ని తాము మెరుగుపరుచుకోవాలని కోరినారు రాష్ట్రవ్యాప్తంగా వందలాది పుస్తకాలు బాలసాహిత్యంలో వస్తున్నాయని నిజామాబాద్ జిల్లా నుంచి కూడా ఇటీవల కాలంలోనే సుమారు 30 పుస్తకాలు వచ్చినాయి అని వారు గుర్తు చేశారు ఈ సందర్భంగా జిల్లా బాలసాహిత్య రంగంలో నిరంతర కృషి చేస్తున్న డాక్టర్ కాసర్లను ప్రవీణ్ కుమార్ శర్మను డాక్టర్ శారదను గంట్యాలను కోకిల నాగరాజును అశోక్ అభినందించారు. జిల్లావ్యాప్తంగా సుమారు 30 పాఠశాలల నుండి దాదాపుగా 150 మంది విద్యార్థులు ఈ కారేశాల అలాగే బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్నారు 30 మంది ఉపాధ్యాయులు జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి తమ విద్యార్థులను తీసుకొని వచ్చి కార్యక్రమంలో భాగస్వాములైనారు అభ్యంతరం విద్యార్థుల సృజలను పోషిస్తూ విద్యార్థులను ఉత్సాహపరుస్తూ విద్యార్థులను కవితా రంగంలో సృజన రంగంలో రాణించేలాగా లక్ష్యంతో సాగిన ఈ సభా కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది సభా కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్ బహుమతులను అందజేశారు. ఈ సభలో వెక్టార్ కళాశాల యజమాని మధుసూదన్ జోషి, టిటియు అధ్యక్షులు లాటికర్ రాము, లక్ష్మీ గణపతి ఆలయం పీఠం వ్యవస్థాపకులు అరుణ్ కుమార్ శర్మ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి.అమర్నాథ్ ,కె.బాబు మరియు ఎంతోమంది సాహిత్య అభిమానులు, బాలసాహిత్య వేత్తలు,40మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు,150 మంది విద్యార్థులు, యువకులు ఈ సభలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లోని ఎన్ఐఈపీఐడీ (దివ్యాంగజన్)ని సందర్శించిన కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:దివ్యాంగులు ప్రత్యేక సామర్థ్యాలు గల వ్యక్తులని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి శ్రీ రామదాస్ అథవాలె అన్నారు. ప్రత్యేక నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకునేందుకు దివ్యాంగుల తల్లిదండ్రులు వారికి మార్గదర్శనం చేస్తూ సహాయపడాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు సికింద్రాబాద్ లోని ఎన్ఐఈపీఐడీ సంస్థకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సహాయాన్ని అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. మేధోపరమైన వైకల్యాలు కలిగిన వారి సాధికారత కోసం సికింద్రాబాద్ లో ఏర్పాటైన జాతీయ సంస్థ - ఎన్ఐఈపీఐడీ ని మంత్రి ఈరోజు సందర్శించి విద్యార్థులకు టీఎల్ఎం (బోధన, అధ్యయన సామగ్రి) కిట్లను పంచిపెట్టారు.

దివ్యాంగ జనుల గౌరవాన్నీ, ఆత్మాభిమానాన్నీ కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సమావేశాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మంత్రి పేర్కొన్నారు. 'వికలాంగులు' అనే పదం స్థానంలో' దివ్యాంగులు' అనే పదాన్ని వినియోగించడం... వైకల్యాలు కలిగిన వారిలోని ప్రత్యేక ప్రతిభను, సమాజానికి వారు అందిస్తున్న తోడ్పాటును గుర్తించడంలో సామాజికపరమైన వైఖరిలో వచ్చిన మార్పునకు సూచన అని కేంద్రమంత్రి అన్నారు. దివ్యాంగుల జీవితాలను మెరుగుపరిచేందుకు మోదీ ప్రభుత్వం అనేక విధానాలను పథకాలను అమలు చేస్తోందని శ్రీ అథవాలె వెల్లడించారు. సంస్థలో అమలవుతున్న కార్యక్రమాలను ప్రశంసించిన మంత్రి, సంస్థ గొప్ప సేవలను అందిస్తోందన్నారు. సామాజిక న్యాయం సాధికారతల మంత్రిత్వ శాఖ ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి, వయోవృద్ధులకు అవసరమైన సేవలను అందించేందుకు సదా సిద్ధంగా ఉందని తెలిపారు.

ఎన్ఐఈపీఐడీ సంస్థ డైరెక్టర్ శ్రీ బీవీ రామ్ కుమార్ కేంద్రమంత్రికి స్వాగతం పలికారు. గౌరవనీయ మంత్రి మార్గదర్శనంలో తమ సంస్థ మేధోపరమైన వైకల్యాలు కలిగిన వారికి సేవలందిస్తోందని, మంత్రి సందర్శన సిబ్బంది, తల్లిదండ్రులు, దివ్యాంగుల్లో స్ఫూర్తిని నింపుతుందని హర్షం వ్యక్తం చేశారు.

సందర్శన సందర్భంగా క్రాస్ డిజెబిలిటీ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (ఒకే వ్యక్తిలో గల పలు వైకల్యాలను గుర్తించి అవసరమైన సహాయాన్ని అందించే కేంద్రం) సహా మంత్రి ఎన్ఐఈపీఐడీ సంస్థ అందిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలని సమీక్షించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులకు అవసరమైన సహాయ సామగ్రిని పంపిణీ చేసిన మంత్రి, వారి తల్లిదండ్రులతో సంభాషించారు.

అనంతరం, తెలంగాణా రాష్ట్రంలో అర్హులైన వారికి సాంఘిక న్యాయ, సాధికారత శాఖ పథకాల అమలు తీరును సమీక్షించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సీనియర్ అధికారులతో శ్రీ అథవాలె సమావేశమయ్యారు. తదనంతరం ఏర్పాటైన పాత్రికేయుల సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి ప్రసంగిస్తూ... షెడ్యూల్డు కులాలు, వెనకబడిన తరగతులు, వయోవృద్ధులు వంటి అణగారిన వర్గాల సంక్షేమం కోసం కేంద్ర సామాజిక న్యాయ, సాధికారతల మంత్రిత్వశాఖ అనేక పథకాలను అమలుచేస్తోందని వెల్లడించారు. పౌరులందరికీ సామాజిక న్యాయం, సమానత, గౌరవం, సమాన అవకాశాలు కల్పించేందుకు శ్రీ మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు. ఆయా పథకాలు విజయవంతంగా అమలయ్యేందుకు అటు రాష్ట్ర ప్రభుత్వ, ఇటు ప్రభుత్వేతర సంస్థల (ఎన్జీవో) సహకారం సమానంగా అవసరమని వ్యాఖ్యానించారు.

పార్లమెంటుపై 2001లో దాడి సందర్భంగా అమరులైన వారికి ప్రధానమంత్రి శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:పార్లమెంటుపై 2001లో దాడి జరగగా ఆ దాడిని అడ్డుకొనే క్రమంలో ప్రాణత్యాగం చేసిన వీరులకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక సందేశాన్ని పొందుపరుస్తూ, ఇలా పేర్కొన్నారు:

"పార్లమెంటుపై 2001లో దాడి జరిగిన సందర్భంగా ఆ దాడిని అడ్డుకొనే క్రమంలో ప్రాణత్యాగానికైనా వెనుదీయక అమరులైన వీరులకు శ్రద్ధాంజలి ఘటించాను. వారు చేసిన త్యాగం మన దేశ ప్రజలకు ఎప్పటికీ ప్రేరణను అందిస్తూ ఉంటుంది. ఆ వీరులు కనబరిచిన ధైర్య సాహసాలకు, అంకిత భావానికి మనం సదా కృతజ్ఞులమై ఉంటాం."

పరస్పర అధ్యయనాన్ని ప్రోత్సహించే దిశగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు పాటిస్తున్న ఉత్తమ పద్ధతుల ప్రదర్శన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈనెల 14,15 తేదీల్లో రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల నాలుగో జాతీయ సదస్సు ఏర్పాటవుతోంది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా ఈ సదస్సు కీలకమైన మరో అడుగు కానుంది.

వేగవంతమైన అభివృద్ధి లక్ష్యాన్ని అందుకునేందుకు సహకార సమాఖ్య స్ఫూర్తి బలోపేతం, కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయ పెంపు అన్న ప్రధానమంత్రి ఆశయానికి అనుగుణంగా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల సదస్సు ఏర్పాటవుతోంది. గత మూడేళ్ళుగా ఏర్పాటవుతున్న ఈ వార్షిక సదస్సుల తొలి సంచిక 2022 జూన్ లో ధర్మశాల వేదికగా నిర్వహించగా, 2023 జనవరి, డిసెంబర్ మాసాల్లో ఢిల్లీ వేదికగా వరసగా రెండో, మూడో సదస్సులు జరిగాయి.

ఈ నెల 13న మొదలై 15న ముగిసే మూడు రోజుల సదస్సు, రాష్ట్రాల భాగస్వామ్యంతో ఉమ్మడి అభివృద్ధి ప్రణాళిక తయారు, అమలు, అందుకు అవసరమయ్యే కార్యాచరణ ప్రణాళిక గురించి ప్రధానంగా చర్చిస్తుంది. ఉపాధి అనుకూల జనసంఖ్య నేపథ్యంలో పారిశ్రామిక స్ఫూర్తి, ఉపాధి, నైపుణ్యాల పెంపునకు ప్రోత్సాహం, తద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత జనాభాకు మెరుగైన ఉపాధి కల్పన అనే లక్ష్యాలను సహకార స్ఫూర్తితో సాధించేందుకు అవసరమయ్యే వ్యూహాలపై సదస్సు దృష్టి సారిస్తుంది.

కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, విభాగాలు, నీతీ ఆయోగ్, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, వివిధ రంగాలకు చెందిన నిపుణుల మధ్య విస్తృతస్థాయిలో జరిగే చర్చల ఆధారంగా, 'ఉపాధి అనుకూల జనసంఖ్య నేపథ్యంలో పారిశ్రామిక స్ఫూర్తి, ఉపాధి, నైపుణ్యాల పెంపు' అనే ప్రధాన ఇతివృత్తానికి సంబంధించి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అనుసరించదగ్గ ఉత్తమ వ్యూహాలను చర్చిస్తారు.

ప్రధాన ఇతివృత్తంలో భాగంగా, ఉత్పాదన, సేవలు, వ్యవసాయేతర గ్రామీణరంగం, పట్టణాలు, పునరుత్పాదక ఇంధనం, పునరుపయోగ ఆర్థిక వ్యవస్థ అనే అంశాలపై లోతైన చర్చలు ఏర్పాటయ్యాయి.

వికసిత్ భారత్ కి అవసరమైన అత్యున్నత స్థాయి నవీన సాంకేతికత (ఫ్రాంటియర్ టెక్నాలజీ), అభివృద్ధి కేంద్రాలుగా నగరాలు, రాష్ట్రాల్లో పెట్టుబడులు, అభివృద్ధి మెరుగుదల కోసం ఆర్థిక సంస్కరణలు, మిషన్ కర్మయోగి ద్వారా సామర్థ్యాల పెంపు అనే నాలుగు అంశాలపై ప్రత్యేక సమావేశాల ఏర్పాటు చేస్తున్నారు.

వ్యవసాయంలో స్వావలంబన ? వంట నూనెలు, పప్పు ధాన్యాలు, వయోవృద్ధుల సంరక్షణ కోసం ప్రత్యేక వ్యవస్థల ఏర్పాటు, పీఎం సూర్య ఘర్-ముఫ్త్ బిజిలీ యోజన అమలు, భారతీయ జ్ఞాన పరంపర అనే అంశాలపై ప్రత్యేక భోజనకాల చర్చలు ఏర్పాటయ్యాయి. పరస్పర అధ్యయనాన్ని ప్రోత్సహించే దిశగా ఆయా ఇతివృత్తాలకి సంబంధించి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు పాటిస్తున్న ఉత్తమ పద్ధతుల ప్రదర్శన కూడా చోటుచేసుకోనుంది.

అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, ఉన్నతాధికారులు, వివిధ రంగాలకు చెందిన విషయ నిపుణులు తదితరులు సదస్సులో పాల్గొంటారు.

కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయని చెత్త పాలన మిది- వైసిపి పై మంత్రి నాదెండ్ల విసుర్లు

అమరావతి, డిసెంబర్ 14: గత సీజన్‌లో వైసీపీ ప్రభుత్వం గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీస సేకరణ కూడా చేపట్టలేదని, ఎందుకు చేయలేకపోయారని మంత్రి ప్రశ్నించారు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ . సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. 'అన్నదాతకు అండగా వైసీపీ' పేరిట వైఎస్సార్‌సీపీ నాయకులు కలెక్టరేట్ల వద్దకు ధాన్యం బస్తాలు తీసుకెళ్లి ఫొటోషూట్లు చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. రైతుల సమస్యలకు పరిష్కారాలు చూపించే విషయంలో చంద్రబాబు సర్కారు ముందుంటుందని, అన్నదాతలకు అండగా నిలుస్తుందని తెలిపారు.

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ధాన్యం కొనుగోలు విషయంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతన్నలకు బకాయిలు చెల్లించకుండా మోసం చేసిందని, వైసీపీ సర్కారు చెల్లించాల్సిన బకాయిలను కూడా కూటమి ప్రభుత్వమే చెల్లించిందని ఆయన పేర్కొన్నారు. రైతులకు ఏ ప్రభుత్వం అండగా నిలబడుతుందో జనాలకు తెలుసునని వ్యాఖ్యానించారు.

వైసీపీ ప్రభుత్వంలో గత ఖరీఫ్ సీజన్‌లో డిసెంబర్ 13 నాటికి 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారని, అయితే కూటమి ప్రభుత్వం ఈ సీజన్‌లో ఇప్పటికే 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని ఆయన వివరించారు. ఈ ఏడాది సంక్రాంతి పండుగ రాకముందే రైతుల కళ్లల్లో సంతోషం కనిపిస్తోందని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవదని ఆయన పునరుద్ఘాటించారు.

జగన్మాత సన్నిధిలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

అమరావతి, డిసెంబర్ 14: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ మధుకర్ భగవత్ దర్శించుకున్నారు. దుర్గమ్మను దర్శించుకున్న ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా అమ్మవారి చిత్రపటం లడ్డూ ప్రసాదం శేష వస్త్రాన్ని మంత్రి ఇతర అధికారులు అందజేశారు.

అంతకుముందు అమ్మవారి ఆలయానికి వచ్చిన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కి ఆలయ మర్యాదలతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఈవో కేఎస్ రామారావు లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్ కు మంత్రితోపాటు ఆలయ అధికారులు పూర్తిస్థాయిలో వివరించారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్ ఆలయ రాక సందర్భంగా పోలీసులు విస్తృతంగా బందోబస్తూ ఏర్పాటు చేశారు.

తిరుమలలో సీబీఐ నేతృత్వంలోని సిట్ తనిఖీలు..

తిరుపతి, డిసెంబర్ 14: సీబీఐ నేతృత్వంలోని సిట్ అధికారులు తిరుమలలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. సిట్ చీఫ్ వీరేష్ ప్రభు, మురళి రంభలు శ్రీవారి ఆలయంలో పలు కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. శ్రీవారి ఆలయంలోని లడ్డూ పోటు, ఆలయం వెలుపల ఉన్న బూందీ పోటు, నెయ్యి నిల్వ కేంద్రం, మార్కెటింగ్ గోడౌన్ లో తనిఖీలు నిర్వహించి నెయ్యి కాల్చి వ్యాపారంలో డాక్యుమెంట్స్ సేకరించింది సిట్ బృందం.లడ్డూ తయారీ విధానం, నెయ్యి వినియోగం, ప్రసాదాల తయారీ, నెయ్యి సరఫరాతో పాటు ఇతర అంశాలపై ఆలయ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. దర్యాప్తులో భాగంగా టీటీడీ ప్రొక్యూర్మెంట్ లో అవసరమైన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. పోటు కార్మికులు, ప్రొక్యూర్మెంట్ సిబ్బందిని నెయ్యి కల్తీపై ప్రశ్నించినట్లు సమాచారం నిన్న తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్ లో సిట్ బృందం కీలక సమావేశం నిర్వహించారు.

అనంతరం టీటీడీ పరిపాలన భవనంలో టీటీడీ ఈవో శ్యామల రావుతో సమీక్ష నిర్వహించారు. ఇక భూదేవి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సిట్ ఆఫీస్ కు పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించినట్లు సమాచారం. అనుమతి లేనిదే ఎవరినీ భూదేవి కాంప్లెక్స్ లోకి అనుమతించకూడదని ఆదేశాలు జారీ చేసింది.

కొత్త మెనూతో విద్యార్థుల ఆరోగ్యానికి మేలు.. అదనపు కలెక్టర్

ఆదిలాబాద్, డిసెంబర్ 14: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నూతనంగా ప్రవేశపెట్టిన మెనూతో విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావాత్ మోతీలాల్ అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్లో శనివారం ప్రభుత్వం న్యూ కామన్ డైట్ మెనూను ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భోజనం అందిస్తే ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఆరోగ్యం బాగున్నప్పుడే చక్కగా చదువుకుంటారని ఆయన చెప్పారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాస్టల్ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని చక్కటి మెనూ తయారు చేయించి, ప్రతిరోజూ విద్యార్థులకు ఆ మెనూ ప్రకారం భోజనాలందించడం సంతోషకరమన్నారు. మండలం కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో స్థానిక తహసీల్దార్ సి.రాజ మనోహర్ రెడ్డి, కవ్వాలలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో స్థానిక ఎంపీడీఓ రాగూర్ శశికళ న్యూ మెనూ ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్, బీసీ హాస్టల్ వెల్ఫేర్ అధికారి రమేష్, ప్రధానోపాధ్యాయుడు శివరాజం, హాస్టల్ వెల్ఫేర్ అధికారిణి శాంత, ఎమ్మార్వై గంగరాజు, ఇన్చార్జి హెచ్.ఎం.రామస్వామి, హెచ్.డబ్ల్యు. ఓ అనసూయ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి.. మంత్రి తుమ్మల

ఖమ్మం, డిసెంబర్ 14: గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లలో గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ, డైట్ చార్జీలు తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చేనేత మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాల సందర్శనకు వచ్చిన మంత్రికి, అధికారులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చదువుతో పాటు డైట్ మెనూ, కాస్మోటిక్ చార్జీలు విస్తృతంగా పెంచిందని, పెరిగిన చార్జీలు గతంలో మూడు నుంచి ఏడవ తరగతి విద్యార్థులకు 950 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 1330 రూపాయలు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు గతంలో 1100 ఉండగా, ప్రస్తుతం 1540 రూపాయలు, అలాగే ఇంటర్ నుంచి పీజీ చదివే విద్యార్థులకు గతంలో 1500 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 2100 రూపాయలు, కాస్మోటిక్ చార్జీలు విద్యార్థినులకు గతంలో 75 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 275 రూపాయలు, విద్యార్థులకు గతంలో మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు 62 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 150 రూపాయలు, ఎనిమిదవ తరగతి నుంచి ఆపై తరగతుల విద్యార్థులకు గతంలో 62 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 200 రూపాయలు పెంచిందన్నారు. దమ్మపేట మండలం గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో ఈ రోజు నుంచి పెంచిన చార్జీలు రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి వచ్చినందున ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.

సంబంధిత ప్రిన్సిపాల్, వార్డెన్లు తప్పనిసరిగా నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావు పేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఈఎంఆర్ఎస్ ఓఎస్ డి, అబ్జర్వర్ కృష్ణారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఆర్ సి ఓ నాగార్జున రావు, కళాశాల ఫ్యాకల్టీలు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనవరి 10 నుండి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు

-అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు రద్దు

-టోకెన్లు కలిగిన భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతి

తిరుపతి, డిసెంబర్ 14:శ్రీవారి ఆలయంలో అత్యంత ప్రాముఖ్యమైన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వచ్చే ఏడాది జనవరి 10నుండి 19వ తేదీ వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యమిస్తూ టీటీడీ పలు నిర్ణయాలు తీసుకుంది. భక్తులు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని టీటీడీకి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం నేపథ్యంలో టీటీడీ తీసుకున్న నిర్ణయాలు..

-దర్శన టోకెన్లు/టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు. టోకెన్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు.. కానీ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు.

-చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ శాఖ, ఎన్ఆర్ఐ మొదలైన విశేష దర్శనాలు ఈ పది రోజుల పాటు రద్దు.

-ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు పది రోజుల పాటు రద్దు.

-భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు.

-గోవిందమాల ధరించిన భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవు. దర్శన టోకెన్లు/టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు.

-భక్తులకు కేటాయించిన టైంస్లాట్ ప్రకారమే క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని సూచన.

-మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లు, మాజీ చైర్మన్ లను వైకుంఠ ఏకాదశి రోజున దర్శనాలకు అనుమతించబడరు. 11 నుండి 19వ తేది వరకు వీరిని దర్శనాలకు అనుమతిస్తారు.

-3వేల మంది యువ శ్రీవారి సేవకులను, అవసరమైన మేరకు యువ స్కౌట్స్అండ్గైడ్స్ ను నియమించుకుని వారి సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోవడం జరుగుతుంది.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. శనివారం తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు- పక్క రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రాజన్న క్షేత్రానికి తరలివచ్చారు.

తెల్లవారు జామున ధర్మ గుండంలో పవిత్ర స్నానాలు ఆచరించిన భక్తులు స్వామివారి దర్శనం కోసం క్యూ లైన్లలో బారులు తీరారు.

గర్భగుడిలో కొలువుదీరిన శ్రీ స్వామివారిని దర్శించుకున్న భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, రూ.40 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ వినోద్ రెడ్డి తెలిపారు.

జమిలీ బిల్లు వచ్చినా ఎపిలో ఎన్నికలు 2029లోనే - చంద్రబాబు

గుంటూరు, డిసెంబర్ 14: జమిలీ బిల్లు అమల్లోకి వచ్చినా ఎన్నికలు జరిగేది మాత్రం 2029లోనే అని స్పష్టం చేశారు చంద్రబాబు . ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే తమ మద్దతు ప్రకటించామన్నారు. జమిలిపై అవగాహన లేని వైసీపీ పబ్బం గడుపుకోవటానికి ఏదిపడితే అది మాట్లాడుతోందని మండిపడ్డారు. 2027 లోనే ఎన్నికలొస్తాయని వైసిపి చెప్పుకోవడం వారి అవగాహనా రాహిత్యమని అన్నారు.

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన నేటి ఉదయం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, వైసీపీ నేతల మాటలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయాయన్నారు. వాళ్లు చేసే డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలతో పాటు ప్రతీ చోటా దీనిపై చర్చ జరగాలన్నారు. విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలని చెప్పారు. 1996 నాటి ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు, 2020 నాటి పరిస్థితులు బేరీజు వేస్తే విప్లవాత్మక మార్పులు అందరి కళ్లకూ కనిపిస్తున్నాయన్నారు. 2047లోనూ ఇదే పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఒకరోజు పెట్టి వదిలేసే కార్యక్రమం కాదన్నారు. భవిష్యత్తుతరాల బాగు కోసం చేసే ఈ ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలని అన్నారు. రేపటి తరం భవిష్యత్తు కోసమే ఈ విజన్ 2047 అని స్పష్టం చేశారు. సాగునీటి సంఘాలు, సహకార, ఇతరత్రా ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామన్నారు. ఈసారి పెట్టే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఎన్నో మార్పులు తీసుకొస్తామని.. సుదీర్ఘ సమీక్షలకు తావివ్వకుండా ప్రశ్నలు ? సమాధానాల రూపంలో దీనిని నిర్వహిస్తామన్నారు. ముందుగానే కలెక్టర్లు, ఎస్పీలకు చర్చించాల్సిన అంశాలపై అజెండా పంపి వాటిపై సమాధానాలు కోరతామని అన్నారు. తద్వారా సమయాన్ని సద్వినియోగం జరగటంతో పాటు మంత్రులు ? అధికారుల మధ్య ఇంట్రాక్షన్ పెరుగుతుందన్నారు.

ఇది ఇలా ఉంటే బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వాణీ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరడంపై సీఎం స్పందిస్తూ.. ఆసుపత్రిలో చేరిన అయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. అద్వానితో తనకు దశాబ్దాల కాలం నుంచి అనుబంధం ఉందన్నారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అద్వాణీ సహకారం మరువలేనిది అని అన్నారు.

వినతుల స్వీకరణ..

కాగా..పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. అనంతరం అందుబాటులో ఉన్న ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. సాగునీటి సంఘాలు, సహకార ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. చంద్రబాబు భేటీలో మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, దేవినేని ఉమా, చినరాజప్ప, అశోక్ బాబు తదితరులు ఉన్నారు.

డోకిపర్రు వెళ్లనున్న చంద్రబాబు

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామాన్ని నేడు సీఎం చంద్రబాబు సందర్శించనున్నారు. గ్రామంలోని శ్రీభూ నవేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో నవమ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం జరిగే బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ అధినేత, దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు (శనివారం) మధ్యాహ్నం 3.45 గంటలకు ఉండపల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు బయలుదేరి 4.00 గంటలకు డోకిపర్రు గ్రామానికి చేరుకుంటారు. హెలిపాడ్ నుంచి రోడ్డు మార్గంలో శ్రీభూ సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి చేరుకుంటారు.

ఆలయ బ్రహ్మోత్సవాల ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 5.20 గంటలకు విజయవాడ (గన్నవరం) ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గం ద్వారా పోరంకిలోని మురళీ రిసార్ట్స్‌కు చేరుకుంటారు. 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ అక్కడ మీటింగ్‌లో పాల్గొంటారు. అనంతరం 8.30గంటలకు ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

కాగా, సీఎం హెలికాప్టర్‌లో డోకిపర్రు రానున్న దృష్ట్యా స్థానిక మేఘా సంస్థ ఫార్మ్ హౌస్ ఎదుట పొలాల్లో హెలిపాడ్ నిర్మాణానికి ఎస్పీ, కలెక్టర్ నిన్న పరిశీలించి అనుమతి ఇచ్చారు. దీంతో మేఘా సంస్థ ప్రతినిధులు యుద్ధ ప్రాతిపదికన హెలిపాడ్ నిర్మాణ పనులు చేపట్టారు. చంద్రబాబు పూజలు చేసే ప్రాంతాన్ని ఎస్పీ, కలెక్టర్ పరిశీలించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆలయ ప్రతినిధులకు సూచనలు చేశారు.

టూరిజం అభివృద్ధికి ఆంధ్ర .. కాశ్మీర్ పరస్పర సహకారం

అమరావతి, డిసెంబర్ 14:టూరిజం రంగంలో కాశ్మీర్ పర్యాటకులను ఎంతగా ఆకర్షిస్తుందో ఆంధ్రప్రదేశ్ కూడా అదేవిధంగా అందరి దృష్టిని తనవైపు మలచుకుంటుందని కాశ్మీర్ కి చెందిన ట్రావెల్ ఏజెన్సీ సంఘ నేతలు ఐటో చైర్మన్ (కాశ్మీర్) నజీర్ షా, ఏడిటిఓఐ చైర్మన్ (కాశ్మీర్) మీర్ అన్వర్ అభిప్రాయ పడ్డారు. ఎత్తైన మంచు కొండలు, చూడచక్కని ప్రదేశాలు, జలపాతాలు, అడ్వెంచర్ టూరిజంతో కాశ్మీర్ అలరారుతుంటే ఆంధ్రప్రదేశ్ అన్నిరకాల హంగులతో పర్యాటకులను ఆకట్టుకుంటుందన్నారు.

శనివారం ఉదయం హోటల్ గ్రీన్ పార్క్ లో జరిగిన సమావేశంలో ఈ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ లో టెంపుల్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం, హిల్ టూరిజం, బీచ్ టూరిజం, స్పా టూరిజం, డెస్టినేషన్ వెడ్డింగ్ లకు విపరీతంగా ఆదరణ పెరిగిందన్నారు. విశాఖలో తాము మూడు రోజులు పాటు పర్యటించామని సాగర తీరం ఎంతో అందంగా, ఆహ్లాదంగా కనిపించిందన్నారు.

అదేవిధంగా కైలాసగిరి, రుషికొండ, తోట్లకొండ, భీమిలి తదితర ప్రాంతాలను సందర్శించామని నజీర్ షా, అన్వర్ లు పేర్కొన్నారు. కైలాసగిరి కొండపై ఉన్న రైలు మార్గాన్ని, రైలును ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కైలాసగిరి కొండపై, రుషికొండ వద్ద విపరీతమైన చెత్త పేరుకుపోయిందని, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిన అవసరం ఉందని తాము గ్రహించినట్లు చెప్పారు. ఆంధ్ర నుంచి వేలాది మంది పర్యాటకులు కాశ్మీర్ కి వచ్చి ఆనందంగా గడుపుతున్నారని, ఇకపై కాశ్మీర్ నుంచి ఆంధ్రకు పర్యాటకులను పంపించే బాధ్యత తీసుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నెగంటి విజయ మోహన్, జిల్లా టూరిజం అధికారి జ్ఞానవేణి తదితరులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నూతన టూరిజం పాలసీని అమల్లోకి తీసుకొచ్చిందని, దానివలన టూరిజం ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రైమ్ జర్నలిస్ట్, రేస్ ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ అధినేత దాడి రవికుమార్, గంట్ల శ్రీనుబాబు, పలువురు ట్రావెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

2024 నాడు భద్రతా ప్రతిజ్ఞను స్వీకరించడానికి ప్రధాన ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:Ajio, JioMart, Netmed, BigBasket, Tata Cliq, Tata 1mg, Zomato మరియు Ola వంటి ప్రధాన ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు డిసెంబర్ 24, 2024న జరుపుకోనున్న జాతీయ వినియోగదారుల దినోత్సవం, 2024 సందర్భంగా భద్రతా ప్రతిజ్ఞను స్వీకరించనున్నాయి.

సేఫ్టీ ప్లెడ్జ్ అనేది ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా అసురక్షితమైన, నకిలీ మరియు నాన్-కన్ఫార్మింగ్ ఉత్పత్తుల విక్రయాలను గుర్తించడం మరియు నిరోధించడం, ఉత్పత్తి భద్రతకు బాధ్యత వహించే చట్టబద్ధమైన అధికారులతో సహకరించడం, విక్రేతలలో వినియోగదారు ఉత్పత్తి భద్రతపై అవగాహన పెంచడం మరియు ఉత్పత్తి భద్రతపై వినియోగదారులకు సాధికారత కల్పించడం.

వినియోగదారుల ప్రయోజనాలను కాపాడే దిశగా ఒక మైలురాయి చర్యగా, భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల శాఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల కోసం భద్రతా ప్రతిజ్ఞను ప్రకటించింది.

భద్రతా ప్రతిజ్ఞ అభివృద్ధి గురించి చర్చించడానికి, వినియోగదారుల వ్యవహారాల శాఖ 16.11.2023న వాటాదారుల సంప్రదింపులను నిర్వహించింది. . తదనంతరం, 21.11.2023న ప్రముఖ వినియోగదారు కార్యకర్త మరియు జర్నలిస్ట్ శ్రీమతి పుష్పా గిరిమాజీ అధ్యక్షతన ఒక కమిటీని ప్రధాన ఈ-కామర్స్ సంస్థలు, పరిశ్రమల సంస్థలు మరియు న్యాయ పీఠాధిపతులు సభ్యులుగా ప్రతిజ్ఞ ముసాయిదా కోసం ఏర్పాటు చేశారు. భద్రతా ప్రతిజ్ఞను సిద్ధం చేసి డిపార్ట్‌మెంట్‌కు సమర్పించాలని కమిటీకి అప్పగించారు. కమిటీ విస్తృతమైన సంప్రదింపుల ప్రక్రియ మరియు డిపార్ట్‌మెంట్ పరిశీలన తర్వాత ప్రతిజ్ఞ యొక్క తుది ముసాయిదా తయారు చేయబడింది.

ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లపై బాధ్యతను నిర్ణయించే సమస్యను ముందస్తుగా పరిష్కరించడానికి అనధికారిక నిబద్ధతగా, ప్రత్యేకించి అసలు విక్రేత గుర్తించలేనప్పుడు లేదా బాధ్యతను అంగీకరించనప్పుడు స్వచ్ఛంద భద్రతా ప్రతిజ్ఞను తీసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక అధికార పరిధులు ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లను ప్రోత్సహించాయి.

ఇ-కామర్స్ యొక్క ప్రత్యేక స్వభావం, కొనుగోలుకు ముందు ఉత్పత్తుల యొక్క భౌతిక పరీక్ష సాధ్యం కాదు, ఉత్పత్తి భద్రత యొక్క కీలక పాత్రను నొక్కి చెబుతుంది, ఇది ఉత్పత్తులు భద్రతా ప్రమాణాలు మరియు నిర్దేశిత నిబంధనలకు కట్టుబడి ఉండాలనే అంచనాపై స్థాపించబడింది. పర్యవసానంగా, ఆన్‌లైన్ షాపర్‌లకు ఉత్పత్తి భద్రత చాలా ముఖ్యమైనది.

ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో అసురక్షిత లేదా సంబంధిత ప్రమాణాలను అందుకోవడంలో విఫలమైన ఉత్పత్తుల విక్రయం వినియోగదారులు మరియు ప్రజల భద్రత మరియు శ్రేయస్సుకు గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తుంది. క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్స్ కింద ప్రమాణాలకు అనుగుణంగా తప్పనిసరి అయిన ఉత్పత్తుల విషయంలో ఇది చాలా కీలకం అవుతుంది.

880 మిలియన్లకు పైగా వినియోగదారులతో, భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఇంటర్నెట్ మార్కెట్. 2030 నాటికి, భారతదేశం ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద ఆన్‌లైన్ షాపర్ బేస్‌ను కలిగి ఉంటుందని అంచనా వేయబడింది, 500 మిలియన్ల మంది దుకాణదారులతో శిమూలం: ఇన్వెస్ట్ ఇండియా ఈకామర్స్ బ్రోచర్.పిడిఎఫ్రి.

భారతదేశంలో ఇ-కామర్స్ యొక్క స్థిరమైన విస్తరణ వెలుగులో, వినియోగదారుల శ్రేయస్సు కోసం ఆన్‌లైన్‌లో విక్రయించే ఉత్పత్తుల భద్రతను నిర్ధారించడం అత్యవసరం.

వినియోగదారుల రక్షణ చట్టం, 2019 ఉత్పత్తిని కొనుగోలు చేసే సమయంలో భద్రత మరియు ఉత్పత్తి ప్రమాణాల ప్రాముఖ్యతను గుర్తిస్తుంది. చట్టంలోని సెక్షన్ 2(9) కింద వివరించిన 'వినియోగదారుల హక్కులు', ప్రాణం మరియు ఆస్తికి హాని కలిగించే వస్తువులు, ఉత్పత్తులు లేదా సేవల మార్కెటింగ్‌కు వ్యతిరేకంగా రక్షించబడే హక్కు మరియు నాణ్యత, పరిమాణం, గురించి తెలియజేసే హక్కును కలిగి ఉంటుంది.

వస్తువులు, ఉత్పత్తులు లేదా సేవల శక్తి, స్వచ్ఛత, ప్రమాణం మరియు ధర, సందర్భానుసారంగా, అన్యాయమైన వాణిజ్య అభ్యాసానికి వ్యతిరేకంగా వినియోగదారుని రక్షించడానికి.వస్తువులు నిర్దిష్ట ప్రమాణం, నాణ్యత, పరిమాణం, గ్రేడ్, కంపోజిషన్, స్టైల్ లేదా మోడల్‌లో ఉన్నాయని తప్పుగా సూచించడం అనేది చట్టంలోని సెక్షన్ 2(47) ప్రకారం నిర్వచించబడిన 'అన్యాయమైన వాణిజ్య పద్ధతి'. ఇంకా, ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏదైనా చట్టం ద్వారా లేదా దాని ప్రకారం నిర్వహించాల్సిన ప్రమాణానికి అనుగుణంగా లేని వస్తువులు చట్టంలోని సెక్షన్ 2(10) ప్రకారం 'లోపభూయిష్టంగా' ఉంచబడతాయి.

ముఖ్యమంత్రి నిర్లక్ష్యంతోనే విద్యార్థులకు కష్టాలు- హరీశ్ రావు

-మాటలే తప్ప చేతలు లేని వ్యక్తి రేవంత్

-ఇప్పటికే 49 మంది విద్యార్థులు మరణించారు

-అయినా సిఎం స్పందన కరవు

-ఇప్పటికైనా కళ్లు తెరవండి..

-విద్యార్థులకు మంచి ఆహారం పెట్టండి

రేవంత్ కు హరీశ్ రావు హితవు

హైదరాబాద్, డిసెంబర్ 14:మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలి.. ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలసి నేడు హరీశ్ రావు పరామర్శించారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ, గురుకుల ల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని అన్నారు.. కలుషిత ఆహారం విద్యార్థుల ప్రాణాలను బలిగొంటుందని , రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదన్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి అయిన ప్పటికీ ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం కొట్టిచ్చినట్లు కనిపిస్తున్నదన్నారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయని మండిపడ్డారు.

గురుకులాలను పరిశీలించుకు వెళుతున్న ప్రతి పక్ష నాయకులను అడ్డుకుంటారని అన్నారు హరీశ్ రావు. మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి , సత్యవతి లను కూడా ఈ ప్రభుత్వం అరెస్టు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడం పై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తు పై లేదా అంటూ నిలదీశారు.

నిన్న నల్గొండ కేతేపల్లి మండలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురై ఆసుపత్రి పాలయ్యాడని వెల్లడించారు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాకులు నిత్య కృత్యం అవుతున్న ప్రభుత్వం ముద్దు నిద్ర వేడడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదన్నారు.

ఏడాదిలో ఏ ఘనకార్యాలు చేశారని ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చారని దుయ్యబట్టారు..తాము గట్టిగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వార్డెన్లు, ప్రిన్సిపల్స్ మీద చర్యలు తీస్కొని చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు.

మధ్యాహ్న భోజనానికి నిధులు విడుదల చేయకుండా ఇబ్బంది పెడుతున్నరని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడం లేదని హరీశ్ రావు వేలెత్తిచూపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవడాన్ని తాము స్వాగతిస్తామన్నారు. అయితే గురుకులాల మొక్కుబడి సందర్శన కాకుండా పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి అని కోరారు.

ప్రచారం కోసం కాదు పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించండి అని హరీశ్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు చలికాలం పిల్లలు వణుకుతున్నారని, వేడి నీళ్ళు కూడా లేవన్నారు , ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు.. హాస్టళ్లలో పని చేసే జీతాలు ఇవ్వడం లేదని, . గ్రీన్ ఛానెల్ ఉంటే ఆరు నెలలుగా హాస్టళ్లకు ఎందుకు డబ్బులు ఇవ్వటం లేదు అని హరీశ్‌రావు నిలదీశారు.

పెద్ద చెరువులో పడి వృద్ధురాలు మృతి

వరంగల్, డిసెంబర్ 14:పట్టణంలోని పెద్ద చెరువులో వృద్ధురాలు మృతిచెందిన సంఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన సంగ నర్సమ్మ (90) వృద్ధురాలు పట్టణంలోని తన కూతురు ఇంటి వద్ద ఉంటోంది.

కాగా తొర్రూరులో శుక్రవారం రాత్రి నుండి నరసమ్మ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు గాలిస్తుండగా శనివారం ఉదయం తొర్రూరు పెద్ద చెరువులో నరసమ్మ మృతదేహం కనిపించిందన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు చెరువు వద్దకు వచ్చి పరిశీలించారు. వృద్ధురాలి మృతికి కారణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం
ఆధ్వర్యంలో

సోమేపల్లి సాహితీ సౌరభం

15 డిసెంబర్ 2024, ఆదివారం
కాటన్ అసోసియేషన్ హాల్, లక్ష్మీపురం, గుంటూరు.

రమ్యభారతి సాహితీ స్రవంతి
సోమేపల్లి లిటరేరీ ఫౌండేషన్

ఉదయం 9.30 గంటలకు
సోమేపల్లి వెంకటసుబ్బయ్య స్మారక సంచిక ఆవిష్కరణ

అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ
జాతీయ అధ్యక్షులు, అరసం
ముఖ్య అతిథి, ఆవిష్కర్త డా. పాపినేని శివశంకర్
కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డు గ్రహీత
ఆత్మీయ అతిథులు ఐ. రమేష్ బాబు వైద్యులు
షేక్ ఇస్మాయిల్ డిప్యూటీ కలెక్టర్ (రి.)
మానుకొండ ఉపేంద్ర రావు అడ్వకేట్
తోటకూర వేంకటనారాయణ రచయిత

ఉదయం 11 గంటలకు
సోమేపల్లి సాహిత్య సదస్సు

అధ్యక్షులు వెలువోలు నాగరాజ్యలక్ష్మి కవి, రచయిత్రి
వచన కవిత్వం డా. సుంకర గోపాల్ కవి, విమర్శకులు
నానీలు కె.జె.రమేష్ కవి, రచయిత

ఉదయం 12.15 గంటలకు
నానా రచన 'నా.. నానీలు' ఆవిష్కరణ

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి.. మంత్రి సీతక్క

ఆదిలాబాద్, డిసెంబర్ 14: రాష్ట్రంలో అధికారంలో ఉన్న తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు శనివారం కడెం మండలంలో 22 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న గంగాపూర్ -ఎర్రచింతల్ వంతెన నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి సీతక్క ఖానాపూర్, ఎమ్మెల్యే వేడమ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విట్టల్ లు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.

ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మారుమూల గ్రామాలు అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. మారుమూల గ్రామాల్లో రోడ్లు, వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఖానాపూర్ నియోజకవర్గం కడెం, ఖానాపూర్ మండలాల సరిహద్దును ఆదివాసీ గిరిజన ప్రజలకు వ్యయ ప్రయాసల దూరం తగ్గించి విద్య, వైద్యం కోసం పేద ప్రజలు త్వరగా చేరుకునేలా గంగపూర్ నుండి ఎర్వ చింతల్ గ్రామానికి కలుపు వంతెన 22 కోట్ల 15 లక్షల రూపాయల వ్యయంతో పై వంతెన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ డి.విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ బోజ్జు మాట్లాడుతూ? ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం, ఖానాపూర్ మండలాల్లోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలకు నిత్యావసర రోడ్డు మార్గమని, వారు ఎన్నో దశాబ్దాల కల, నిరీక్షణకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తెరపడుతుందన్నారు.

ఈకార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష, అభినవ్, నిర్మల్ డీఆర్డీఓ విజయలక్ష్మి, నిర్మల్ ఆర్డీఓ రత్న కళ్యాణి, నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కే శ్రీహరిరావు, కడం తహసీల్దార్ సుజాత రెడ్డి, ఎంపీడీఓ అరుణ, పీఆర్ ఈఈ శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డి, బి.రమేష్, యమ్ మల్లేష్ యాదవ్, పి.భూషణ్, పి.శ్రీనివాసరెడ్డి, ముస్కు రాజేందర్ రెడ్డి, ఆకుల లచ్చన్న, గంగాపూర్ మాజీ ఎంపీటీసీ ఎం దాసు నాయక్, కడెం మాజీ ఎంపీపీ బి.చక్రపాణి, మాజీ సర్పంచులు ఏ.శాంత చంద్రహాస్, సదర్ లాల్ ఊర్వతి భీం బాయి, ఆనంద్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

4జి, 5జి సెల్యులార్ టెక్నాలజీల మధ్య, ఒక జి అత్యంత ముఖ్యమైనది

– ఎవరూ క్యాన్సర్ బారిన పడవద్దు: శ్రీ జిష్ణు దేవ్ వర్మ, గవర్నర్

హైదరాబాద్, డిసెంబర్ 14, (ఎక్స్ ప్రెస్ న్యూ స్);గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ యొక్క 11వ వార్షిక నివేదికను ఇతర ప్రముఖులతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ఆవిష్కరించారు. శుక్రవారం రాత్రి నగరంలోని జూబ్లీహిల్స్ హోటల్ దస్పల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్యాన్సర్ బతికి ఉన్నవారి గురించి ప్రస్తావిస్తూ, క్యాన్సర్ కాంకరర్ అనేది ఉపయోగించడానికి అత్యంత సముచితమైన పదం, మరియు ఇది స్ఫూర్తిదాయకంగా కూడా ఉంది. ప్రభుత్వానికి పరిమిత వనరులు ఉన్నాయి మరియు ప్రైవేట్ సంస్థలకు వారి సవాళ్లు ఉన్నాయి. ఉఅఈ వంటి లాభాపేక్షలేని సంస్థలు ప్రజారోగ్యంలోని అంతరాలను పూడ్చివేసి కీలకపాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. క్యాన్సర్‌తో ఎవరూ బాధపడవద్దు. మేము 3ఉ, 4ఉ మరియు ఇప్పుడు 5ఉ పరిభాష, సెల్యులార్ టెక్నాలజీలను వింటున్నాము. కానీ అతి ముఖ్యమైన జి 'మంచితనం'. మన మంచితనం ద్వారా కనెక్టివిటీని నిర్ధారిద్దాం, అని ఆయన అన్నారు. ఉఅఈ వారి అడుగుజాడలను ఈశాన్య రాష్ట్రాలకు విస్తరించాలని కూడా ఆయన సూచించారు. సపోర్టింగ్ ఆర్గనైజేషన్స్‌ను కూడా అవార్డులతో సత్కరించారు. 11వ వార్షిక నివేదికను అందజేస్తూ సీనియర్ కన్సల్టెంట్ రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ మరియు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చిన్నబాబు నుంకవల్లి మాట్లాడుతూ క్యాన్సర్ మరణశిక్ష కాదని, ఇది జయించదగిన సవాలు అని అన్నారు. సంవత్సరానికి, ఉఅఈ ఉచిత మొబైల్ స్క్రీనింగ్ ద్వారా లక్ష మంది జీవితాలను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది నాన్- కమ్యూనికేట్ వ్యాధులు. నాణ్యమైన క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు చికిత్సను గ్రామీణ వర్గాల ఇంటి వద్దకు తీసుకురావడం, లెక్కలేనన్ని జీవితాలను మార్చడం దీని లక్ష్యం. ఇంకా మాట్లాడుతూ, క్యాన్సర్ భారాన్ని తగ్గించే గొప్ప మిషన్‌తో ఉఅఈ ప్రారంభించబడిందని ఆయన అన్నారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ అని విస్తృతంగా పిలువబడే గ్లోబల్ రీసెర్చ్ అండ్ క్యాన్సర్ ఎడ్యుకేషన్ క్యాన్సర్ ఫౌండేషన్ మానవాళికి 11 సంవత్సరాల సేవను జరుపుకుంది. సహకారాలు మరియు పరిశోధన మరియు ఆవిష్కరణలు ప్రముఖ రచయిత అరుణ్ తివారీ, శ్రీధర్, పోషకుడు మరియు ఉఅఈ ఫౌండేషన్ యొక్క రెండు వందల మందికి పైగా మద్దతుదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీతక్క బిజీబిజీ.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రివర్యులు

ఆదిలాబాద్, డిసెంబర్ 14: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఉట్నూర్ సాహితీ వేదిక కవి జాదవ్ మురళి రచించిన మహా నినాదం పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు కవులు ఇలాంటి మంచి పుస్తకాలను రచించడం సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే బోజ్జు పటేల్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో ఉట్నూరు సాహితీ వేదిక కవులు సామాజిక చైతన్యం మీద, పలు అంశాలపై రచిస్తున్న పుస్తకాలు ఎంతో గొప్పవని కొనియాడారు.

ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఖానాపూర్ శాసనసభ్యులు వేడమ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణ, ఉట్నూర్ సాహితీ వేదిక అధ్యక్షులు కవన కోకిల జాదవ్, బంకట్ లాల్, కవి జాదవ్ మురళి, పూర్వ అధ్యక్షులు శ్రావణ్ రాథోడ్, కోశాదికారి జాదవ్ ఇందల్ సింగ్, బంజారా, ప్రచార కార్యదర్శి ఆత్రం మోతిరాం పాల్గొన్నారు.

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కోట్నాక్ దౌలత్ రావు, శనివారం ఉట్నూర్ లో పంచాయతీరాజ్, శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బోజ్జు పటేల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో శనివారం మంత్రి సీతక్క పర్యటన నేపథ్యంలో ఉట్నూర్ స్థానిక అంబెడ్కర్ చౌక్ వద్ద బీఆర్ఎస్, బీఆర్ఎస్ వి నాయకులు మంత్రి సీతక్కను అడ్డుకునే ప్రయత్నం చేయగా.. పోలీసులు హుటాహుటిన తరలివచ్చి బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ లు చెయ్యడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పంద్రా జైవంత్ రావు, బీఆర్ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్, మాజీ వైస్ ఎంపీపీ సలీమోద్దీన్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాంకిడి గురుకుల పాఠశాలలో ఫుడ్ ఫాయిజాన్ తో మృతిచెందిన శైలజ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే 20లక్షల రూపాయలు అందజేయాలని, అదేవిధంగా ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలు అని చెప్పి ఒక్క గ్యారెంటీ అమలు చెయ్యలేని ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేంద్రే రమేష్, కటం రమేష్, కొమ్ము విజయ్, శ్యామ్, క్రాంతి కుమార్, సోనే రావు, సురేష్, స్వామి, పొన్నం సాయి, పాండ్ రంగ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సినిమాకు రాజ్‌కపూర్ అందించిన సేవలు ఎనలేనివి : పవన్‌కల్యాణ్

అమరావతి, డిసెంబర్ 14: భారతీయ సినిమాకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, పద్మభూషణ్ గ్రహీత రాజ్‌కపూర్ చేసిన కృషి ఎనలేనిదని ఏపీ డిప్యూటీ సీఎం, ప్రముఖ సినీనటుడు పవన్‌కల్యాణ్ అన్నారు. రాజ్‌కపూర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా పవన్‌కల్యాణ్ ట్వీటర్ వేదిక ద్వారా నివాళి అర్పించారు.

' ది షోమ్యాన్ ఆఫ్ ఇండియన్ సినిమా' గుర్తింపు పొందిన రాజ్‌కపూర్ భారతీయ సినిమాకు అందించిన అపారమైన సేవలకు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. తన అసాధారణమైన నటనతో హిందీ చిత్ర పరిశ్రమను పునర్నిర్మించారని తెలిపారు.

మూడు జాతీయ అవార్డులు, 11 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సొంతం చేసుకుని అంతర్జాతీయ గుర్తింపు పొందారని కొనియాడారు. అతని టైమ్‌లెస్ క్లాసిక్ ' ఆవారా' మూవీ నేటికి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరిస్తూనే ఉందని తెలిపారు. కపూర్ కుటుంబం రాజ్‌కపూర్ వారసత్వాన్ని నిలబెట్టిందని కొనియాడారు.

దేవాదాయ గోశాలలో ఉన్న ఆవులను ఉచితంగా 3 వేల వరకు పంపిణీ

రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్

హైదరాబాద్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గోశాలలో ఆవులు వద్దు... రైతుల వద్ద ఉండడం ముద్దు అన్న నినాదం తో రైతు సంక్షేమ సేవా సంఘం ఒక సంవత్సరం కాలం నుండి దేవాదాయ గోశాలలో ఉన్న ఆవులను ఉచితంగా మూడు వేల వరకు పంపిణీ చేసినట్లు రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ తెలిపారు. గోశాలల ఉన్న ఆవులకు సరైన ఆహారం లేదు కాబట్టి అవి రైతుల దగ్గర ఉంటే సుఖపడతాయని దేవాదాయ యాజమాన్యాన్ని మెప్పించి ఒప్పించి రైతులకు ఇప్పించడానికి అహర్నిశలు రైతు సంక్షేమ సేవ సంఘం కృషి చేస్తుందన్నారు ఇప్పటివరకు వేములవాడ రాజరాజేశ్వరి దేవస్థానం నుండి పెద్ద మొత్తంలో ఆవులను ఇప్పియడం జరిగింది ఇది నిరంతరంగా జరుగుతున్న ప్రక్రియ అలాగే ఇంకా వేరే దేవా స్థానంలో ఉన్న ఆవులను కూడా రైతులకు ఇవ్వాలని దేవాదాయ ధర్మాదాయ మంత్రివర్యులు కొండ సురేఖ మరియు రాష్ట్ర కమిషనర్ గారికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ప్రేమ్సాగర్ యాదవ్ తెలిపారు. అలాగే ప్రైవేట్ గోశాలల ఉన్న ఆవులను కూడా రైతులకు ఇవ్వాలని తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులను కూడా పిటిషన్ వేయడం జరిగిందని తెలిపారు.

గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

చదువుతో పాటు నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడమే ధ్యేయంగా అడుగులు

8 ఏళ్ల తర్వాత డైట్ చార్జీలు, 16 ఏళ్ల తరువాత కాస్మోటిక్స్ చార్జీల పెంపు

విద్యార్థుల ఇష్టాలకు తగ్గట్లుగా మెనూ రూపకల్పన

-మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

మెదక్, డిసెంబర్ 14: శనివారం, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పథకాన్ని ప్రారంభించి, డైట్ మెనూ చాట్ ఆవిష్కరించి విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఈ సందర్భంగా విద్యార్థులందరూ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావుకు ఘన స్వాగతం పలికారు. అలాగే పాఠశాల/జూనియర్ కళాశాలలోని తరగతి గదులను, వరినరాలను, వంట గదిని, కూరగాయలను, సరుకులను పరిశీలించి, మంచిగా ఏర్పాటు చేశారని నిర్వాహకులను మైనంపల్లి రోహిత్ రావ్ అభినందించారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గుణాత్మక విద్య నాణ్యమైన మెనూ అందించి ప్రభుత్వ విద్యాలయాల్లో కార్పొరేట్ స్థాయి దీటుగా విద్యను అభ్యసించాలని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు పోతుందన్నారువచ్చే పదిఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని, అందుకు తగ్గట్లుగా కష్టంతో ఇష్ట పడి చదవాలని, చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మానేయకూడదని, జీవితంలో ఉన్నత విలువలతో కూడిన లక్ష్యాలను ఛేదించాలని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సూచించారు. అంతకుముందు కొత్త డైట్ మెనూ బోర్డును విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి శాసనసభ్యులు ఆవిష్కరించారు. అలాగే ఎస్ఓపీ హ్యాండ్ బుక్ ను విడుదల చేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పద్మావతి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వడియరాజుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ గా మాస్టర్ రమా

హైదరాబాద్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అఖిలభారత వడియరాజుల సంక్షేమ సంఘం తెలంగాణ స్టేట్ మహిళా ప్రెసిడెంట్ గా నిజాంపేట్ మెడిటేషన్ మాస్టర్ రమా నియమితులైనారు. ఈ సందర్భంగా మాస్టర్ రమా మాట్లాడుతూ మెడిటేషన్ సేవలో ఉంటూ ధ్యాన ప్రచారం చేస్తూ ఇంతటి గొప్ప పదవిని స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. నాకు ఉన్న అర్హత ఓన్లీ ధ్యానం మాత్రమే, అలాంటి ధ్యానాన్ని నేర్పిన గురువు ఝూన్సీ మేడం ఈరోజు ఇలా ధ్యానం టీచర్గా ధ్యాన ప్రచారం చేయడానికి నా గురువైన ఝూన్సీ మేడమే కారణం అలా ధ్యానం నేర్చుకున్న నేను ధ్యాన ప్రచారాన్ని చేస్తూ జ్ఞానం పంచుతూ ఉచిత సేవ చేస్తూ ముందుకేలు తానన్నారు. ప్రజా సేవకి అంకితం అవ్వడమే నాకున్న అర్హత అలాంటి గొప్ప ధ్యానాన్ని జ్ఞానాన్ని అందించిన గురువుకు అభినందనలు తెలిపారు.

గుడిలో మహిళపై తొమ్మిది మంది అత్యాచారం

భువనేశ్వర్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అస్సాంలోని గౌహతి ప్రాంతంలో దారుణంలో వెలుగులోకి వచ్చింది. బోరాగఢ్‌లో ఓ మహిళపై తొమ్మిది మంది సామూహిక అత్యాచారం చేశారు. దీనికి సంబంధించిన వీడియో వాట్సప్ గ్రూపులలో వైరల్ కావడంతో పోలీసులు కేసు నమోదు చేసి తొమ్మిది మంది అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవంబర్ 17న నిజారాపార్ ప్రాంతంలోని దుర్గ గుడి సమీపంలో మహిళపై తొమ్మిది సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. డిసెంబర్ 12న వాట్సాప్ గ్రూపులలో వైరల్ కావడంతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితులు కుల్దీప్ నాథ్(23), బిజయ్ రాభా(22), పింకుదాస్(18), గగన్ దాస్(21), సౌరవ్ బోరో(20), మ్రినాల్ రాభా(19) ఆరుగురిని అరెస్టు చేశారు. మిగిలిన ముగ్గురు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

ఆర్థిక వృద్ధి లేకుండా స్థిరమైన వృద్ధిని సాధించలేము

-రజనీష్ కుమార్, మాస్టర్ కార్డ్ ఇండియా చైర్మన్

హైదరాబాద్, డిసెంబర్ 14, (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ శుక్రవారం రాత్రి రెడ్ హిల్స్‌లోని తన ప్రాంగణంలో నావిగేటింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ బిజినెస్ విత్ పర్పస్ అండ్ ఇంపాక్ట్" అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించింది. ముఖ్య అతిథిగా మాస్టర్ కార్డ్ ఇండియా చైర్మన్ రజనీష్ కుమార్ హాజరయ్యారు. 100 మందికి పైగా హాజరైన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వ్యాపార నాయకులు సమాజాన్ని తీర్చిదిద్దుతారని అన్నారు. ఇూఉ అంటే పర్యావరణం, సామాజికం మరియు పాలన అనేది ఆర్థికేతర అంశాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా కంపెనీ యొక్క స్థిరత్వం మరియు నైతిక ప్రభావాన్ని అంచనా వేసే ఫ్రేమ్‌వర్క్. ఇూఉ అనేది ఇప్పుడు ఎక్కువగా చర్చింపబడుతున్న అంశం, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా హాట్ టాపిక్ అన్నారు. ప్రపంచ శక్తిగా ఎదగడానికి భారత్ తీవ్రంగా కృషి చేస్తోంది. ఇతర దేశాల మాదిరిగానే, మనకు కూడా గ్లోబల్ వార్మింగ్ (భూతాపం), క్లైమేట్ చేంజ్ (శీతోష్ణస్థితి మార్పు) లాంటి అనేక సవాళ్లు ఉన్నాయి. ప్రతిష్టాత్మకమైన వృద్ధి కూడా అనేక సవాళ్లను తెస్తుంది అన్నారు. 1970లో నోబెల్ గ్రహీత మిల్టన్ ఫ్రైడ్‌మాన్ రచించిన "ఎ ఫ్రైడ్‌మ్యాన్ డాక్ట్రిన్--ది సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆఫ్ బిజినెస్ ఈజ్ టు ఇన్‌క్రీజ్ ఇట్స్ ప్రాఫిట్స్" అనే శీర్షికతో న్యూయార్క్ టైమ్స్ కథనం ఒక కంపెనీ యొక్క ఏకైక బాధ్యత దాని వాటాదారులకు లబ్ది చేకూర్చడం మాత్రమేనని వాదించారు . వ్యాపారాల యొక్క ప్రాథమిక బాధ్యత షేర్‌హోల్డర్‌కు వారి పెట్టుబడులకు లాభదాయకతను పెంచడం అని ఇప్పటి వరకు గ్రహించబడింది. ఉద్యోగాలను సృష్టించడం మరియు ఆర్థిక వ్యవస్థను నడపడం ద్వారా సమాజానికి ప్రయోజనం చేకూర్చడం. కానీ కొన్నేళ్లుగా అది మారిపోయింది. 1990 సంవత్సరం నుండి, వాటాదారులపై ప్రభావం గురించి అవగాహన పెరిగింది. వాటాదారుల నుండి ఇప్పుడు ఉద్యోగులు, ప్రభుత్వం, సరఫరాదారులు, సంఘాలు, కార్యకర్తలు మరియు ఇతరులతో కూడిన వాటాదారులపై కూడా దృష్టి కేంద్రీకరించబడింది. పెట్టుబడి దార్లపై దృష్టి సారించడంతో పాటు, వాటాదారుల పైన కూడా వారి ధ్రుక్పథం మారిందని, భారత్పే చైర్మన్, ఓఆఎ మరియు ూఆఎ మాజీ చైర్మన్ రజనీష్ కుమార్ తెలిపారు.

నూతన మెనూతో ఎంతో ప్రయోజనం..

-రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి

ఆదిలాబాద్, డిసెంబర్ 14: రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని హాస్టళ్లలోని విద్యార్థుల కోసం నూతనంగా ప్రవేశపెట్టిన కామన్ డైట్ మెనూతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన న్యూ కామన్ డైట్ మెనూను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అన్ని హాస్టళ్ళలోని విద్యార్థులందరికీ కామన్ మెనూను ప్రవేశపెట్టిందన్నారు.

విద్యార్థులకు చక్కటి భోజనం అందిస్తేనే ఆరోగ్యంగా ఉండి చదువుకున్నది ఒంట పడుతుందని ఆయన చెప్పారు. హాసళ్ళలోని విద్యార్థులు నూతన కామన్ డైట్ మెనూను సద్వినియోగపరచుకోవాలని ఆయన సూచించారు. పేద విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చక్కగా చదువుకొని ఉన్నత హోదాలో ఉండాలని, పేద విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రయోజకులను చేయడానికి తమ ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఆయన తెలిపారు. మండలంలోని తపాల్ పూర్ ఎస్సీ హాస్టల్లో నూతన కామన్ డైట్ మెనూను స్థానిక డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ ఠాగూర్ శశికళ, కవ్వాల ఆశ్రమం గిరిజన బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రామస్వామి, హాస్టల్ వెల్ఫేర్ అధికారిణి అనసూయ, ఆ గ్రామ న్యాయవాది బి.సంతోష్ నాయక్, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర నాయకుడు షోహెల్ షా, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మత్ ఖాన్, తపాల్ పూర్ హాస్టల్ వెల్ఫేర్ అధికారి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

మహిళపై చిరుత దాడి.. భయం భయంలో ప్రజలు

ఆదిలాబాద్, డిసెంబర్ 14:ఆదిలా బాద్ జిల్లాలో మరోసారి చిరుత విరుచుకుపడింది. బజార్ హత్నూర్ మండలం డెర్రాలో బహిర్భూమికి వెళ్లిన మహిళపై చిరుత దాడి చేసింది. చిరుత దాడిలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న బాధితురాలిని స్థానికులు గమనించి.. చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. బాధితురాలిని భీమాబాయిగా గుర్తించారు. బాధితురాలి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

కాగా, ఇటీవలే కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ యువతిపై పులి దాడి చేసి ప్రాణాలు తీసిన సంగతి తెలిసిందే. జిల్లాలోని కాగజ్‌నగర్ మండల పరిధిలోని బెంగాలీ క్యాంపు ఆరో నెంబర్ విలేజ్ సమీపంలో గన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ కూలీకి వెళ్లింది. పత్తి చేనులో పత్తి ఏరుతుండగా.. పులి వెనక నుంచి అకస్మాత్తుగా దాడి చేసింది. ఊహించని పరిణామం యువతి పులిని ప్రతిఘటించలేకపోయింది.

ఆహ్వానము

ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కారం - 2024

ప్రముఖ కవి, విమర్శకులు
గుంటూరు లక్ష్మీనరసయ్య గారికి ప్రదానం

15-12-2024, ఆదివారం, సమయం : ఉ॥ 11-00 గం॥కు
వేదిక : సింగిల్‌విండో కార్యాలయం, ఆర్.డి.ఓ.ఆఫీస్ ఎదురుగా, నాగర్‌కర్నూల్.

అధ్యక్షులు : వనపట్ల సుబ్బయ్య అధ్యక్షులు, పెంపొదుపు సాహిత్య సాంస్కృతిక వేదిక
పురస్కార గ్రహీత : గుంటూరు లక్ష్మీనరసయ్య ప్రముఖ కవి, విమర్శకులు
ముఖ్య అతిథి : డా. యాకూబ్ హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షులు
ప్రధాన వక్త : డా.కోయి కోటేశ్వర్ రావు తెలుగుశాఖ అధ్యక్షులు, ప్రభుత్వ సిటీ కళాశాల
విశిష్ట అతిథులు : జెట్టి ధర్మరాజు ఎస్.సి.ఎస్.టి.,బి.సి.మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు
కోట్ల వెంకటేశ్వర రెడ్డి కాళోజీ అవార్డు గ్రహీత
డా. ప్రతాప్ కౌటిల్యా సైన్స్ పాపులర్ రచయిత
మంగి విజయ్ దళిత నాయకులు
కొత్తపల్లి కుమార్ బహుజన నాయకులు
చిక్కొండ్ర నాగన్న బహుజన నాయకులు
నాగవరం బాల్‌రాం ప్రముఖ కవి
కందికొండ మోహన్ సీనియర్ జర్నలిస్టు
వహీద్‌ఖాన్ కవి, కథకులు
కందికొండ గీత బద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు
సంబరాజు రవిప్రకాశ రావు కవి, రచయిత
ముచ్చర్ల దినకర్ జర్నలిస్ట్
కల్వకోల్ మద్దిలేటి కవి, గాయకులు
దేవరపాగ ప్రభాకర్ యం.ఇ.ఎఫ్. జిల్లా అధ్యక్షులు
వసంతం దేవరాజు యాదవసంఘం అధ్యక్షులు

ఎదిరెపల్లి కాశన్న ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కార కమిటి

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టం తెచ్చి అమలు చేయాలి

– జాతీయ సోషలిస్ట్ కూటమి డిమాండ్

హైదరాబాద్ డిసెంబర్ 14 కూడా లేని ప్రభుత్వ రంగంలో (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రస్తుత రిజర్వేషన్ సరిగ్గా అమలు

పార్లమెంటు సమావేశాల్లో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టం ప్రవేశ పెట్టి ఆమోదం తెలుపాలని జాతీయ సోషలిస్ట్ కూటమి డిమాండ్ చేసింది. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ జాతీయ కై దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా శనిఉవారం అబిట్స్ లోని సుర్యలోక్ కాంప్లెక్స్ లో మేధావుల తో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోషలిస్ట్ కూటమి జాతీయ చైర్మన్ యల్. జై బాబు మాట్లాడుతూ 1991గ్లోబలైజేషన్ అర్థక సంస్కర్ణ లు అమలు మూలంగా ప్రభుత్వ రంగం తగ్గిపోయి 90శాతం ప్రై వేట్ రంగం పెరిగిందన్నారు. ప్రై వెట్లో రిజర్వేషన్ లేకపోవటం మూలంగా రిజర్వేషన్ వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుంది. 10శాతం జరగనందున ఇక్కడ అన్యాయమే జరిగిందన్నారు. ఉన్నది కూడా ప్రయివేట్ పరం గా మారే పరిస్థి ఉన్నందున త్వరగా ప్రై వేట్ లో రిజర్వేషన్ చట్టం అమలులోకి తేవాలని డిమాండ్ చేసారు. 1981సెన్సెస్ ప్రకారంఇప్పటికి రిజర్వేషన్ అమలు మూలంగా బఇ బబి లు 2లక్షల ఉద్యోగాలు కోల్పోయార ని 2024జనాభా ప్రకారం అమలు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగాల్లో కేంద్రం లక్షలు కోట్లు పెట్టబడులు విత్ డ్రా చేయడం మూలంగా40% బఇ బబి ఓబీసీలు కోల్పోయరని ఆవేదన వ్యక్తం చేసారు. ఇక భారీ ఉద్యోగాలు ప్రభుత్వరంగంలో లేనట్లేనని ప్రై వేట్ లో మాత్రమే ఈ అవకాశం ఉన్నందున నూతన చట్టం తెచ్చి న్యాయం అందించా లన్నారు. ఓసి లు 61.6%ఉద్యోగాల్లో సంపదలో 51.6%సమానత్వాన్ని దాటి ఉన్నారని ఎస్సిఎస్టి లు కలిపి 5% ఓబిసి లు 4%మాత్రమే ఉన్నారని ఎప్పటికి సామజిక ఆర్థిక అసమానతలు తొలగిస్తారని ప్రశ్నించా రు. రిజర్వేషన్లు –సమానత్వాన్ని ఎప్పటికీ కాపాడుతారో కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు చర్చ జరపాలన్నా రు. ప్రశ్నిస్తే కక్ష గట్టి సోషల్ –పొలిటికల్ యాక్టివిటీస్ని క్రిమినల్ యాక్టివిటీస్ గా మార్చి సామజిక వేత్తలను అక్రమంగా జైల్లో పెడుతు న్నారు ఇది అన్యాయం అన్నారు. నిమ్న జాతులను వివక్షతతో చూడడం రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగం హక్కులు కాపాడుకునే స్వేచ్ఛ ఉందన్నారు.దేశం చైనాను మించి వృద్ధి రావాలంటే సూక్ష్మ –చిన్న –మధ్య –భారీ పరిశ్రమలు ఏర్పాటు కు నడు పాయలు అందుబాటులోకి రావాలని. కులవృత్తులు బలోపేతం అవ్వాలని బ్యాంకులు పెట్టు బడులు గ్రామస్తాయి కి బలంగా సేవలు విస్తరించాలన్నారు. ప్రభుత్వ రంగసంస్థల్లో ల్లో . బ్యాంక్ ల్లో ఆర్థిక రంగాల్లో. చట్ట సభల్లో కార్పొరేట్ శక్తులు శాశిస్తున్నారని. రాజ్యాంగ అమలుకు అడ్డు పడుతున్నా రన్నారు. 94శాతం అనార్గ్ నైస్ ప్రజల సంక్షేమం ఆర్థిక రంగంతో ముడిపడి ఆర్డక రంగంలో ప్రజలంతా లబ్ది పొందు తున్నందున ప్రై వేట్ రంగం ఎంత పెరిగితే దేశం అంత అభివృద్ధి చెందుతుంది అందుకే చట్టభద్ధత ఉన్న అన్ని ప్రై వేట్ సంస్థల్లో రిజర్వేషన్ అడిగే హక్కు ఉన్నందున కేంద్ర ప్రభుత్వం ప్రై వేట్ రంగాన్ని బ్యాలన్స్ చేసి చట్టం అందించాలని దీనిపై అన్నీరాజకీయ పార్టీలతో పార్లమెంట్లో చర్చ పెట్టాలని. ప్రభుత్వ –ప్రై వేట్ ఉద్యోగులకు నూతన పెన్షన్ ఒకే విధానం తో చట్టం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా భుక్య ప్రసాద్,నా యకత్వం లో తెలంగాణా రాష్ట్ర కమిటి ఏర్పడింది. ఈ సమావేశం లో జై స్వరాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రినివా గౌడ్,శ్రినివాస్ నాయుడు,పి. చర్చల్,కొమ్ము అధిరప్ప, ఆంధ్రప్రేదేశ్ రాష్ట్ర అధ్యక్షులు అప్పల్ రాజు,సిహెచ్ బాల క్రిష్ణ, పి,వెంకట్ రావు,తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు తీపి కబురు.. వచ్చే నెల నుంచి తాకట్టు లేకుండా రూ.2లక్షల లోన్ మంజూరు..!

హైదరాబాద్, డిసెంబర్ 14: అన్నదాతలకు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) శుభవార్త చెప్పింది. ఎటువంటి ఆస్తుల తాకట్టు లేకుండా తీసుకునే రుణ పరిమితిని రూ.2 లక్షలకు పెంచేసింది. 2025 జనవరి ఒకటో తేదీ నుంచి తాకట్టు లేకుండా రూ.2 లక్షల వరకూ పంట రుణం తీసుకోవచ్చు. చిన్న, సన్నకారు రైతులకు పంటల సాగు వ్యయం భారం కాకుండా ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. రోజురోజుకు ద్రవ్యోల్బణం పెరిగిపోవడం, ఖర్చులు పెరగడంతో రైతులకు రుణ పరపతి సౌకర్యం మెరుగు పర్చాల్సిన అవసరం ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ తెలిపింది. తాజా నిర్ణయం వల్ల 86 శాతం మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొంది.

తాజా నిర్ణయం మేరకు బ్యాంకులు పంట రుణాలపై కొత్త మార్గదర్శకాలు జారీ చేయడంతోపాటు అన్నదాతల్లో అవగాహన కల్పించాలని ఆర్బీఐ ఆదేశించింది. తాజాగా కేంద్రీయ బ్యాంకు నిర్ణయం వల్ల కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) ద్వారా రుణ సౌకర్యం తేలిక కావడంతోపాటు గవర్నమెంట్ మోడిఫైడ్ ఇంటరెస్ట్ సబ్ వెన్షన్ స్కీమ్ కింద సరసమైన వడ్డీరేట్లపై రూ.3-4 లక్షల వరకూ రుణం పొందొచ్చు. 2004లో ఎటువంటి తాకట్టు లేకుండా రూ.10 వేల రుణం మాత్రమే తీసుకునే వెసులుబాటు ఉంది. కానీ, క్రమంగా ఆర్బీఐ ఈ పరిమితి పెంచుతూ వస్తోంది. కింది స్థాయిలో బ్యాంకులు మాత్రం తాకట్టు లేకుండా రుణాలు మంజూరు చేయడం లేదు. దీనివల్ల పంటల సాగు కోసం రైతులు ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి చిక్కుల్లో పడుతున్నారు.

అల్లుఅర్జున్ అరెస్టులో ప్రభుత్వం జోక్యం లేదు

–మంత్రి సీతక్క

హైదరాబాద్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సిని నటుడు అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంపై మంత్రి సీతక్క స్పందించారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అల్లు అర్జున్ అరెస్టులో ప్రభుత్వం జోక్యం లేదన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్ చట్టప్రకారమే జరిగిందని.. మాకెలాంటి కక్ష లేదని చెప్పారు. అల్లు అర్జున్ భార్య తరుపున సీఎం రేవంత్‌రెడ్డికి బంధుత్వం ఉందిని..ఈ విషయంలో ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని చెప్పారు.

చట్టం తన పని తాను చేసుకుపోతుందని, చట్టం ముందు అందరూ సమానమేనని అన్నారు.కాగా, పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాట కేసులో శుక్రవారం చిక్కడపల్లి పోలీసులు అల్లుఅర్జున్ అరెస్టు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ తరలించారు.. అక్కడ నుంచి వైద్య పరీక్షల కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత నాంపల్లి కోర్టులో హాజరు పర్చగా.. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో హైకోర్టును ఆశ్రయించగా.. సుదీర్ఘ వాదనల తర్వాత అల్లుఅర్జున్ కు 4 వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, బెయిల్ ప్రాసెస్ లేట్ కావడంతో నిన్న ఆయన చంచల్ గూడ జైలులోనే ఉండాల్సి వచ్చింది. శనివారం ఉదయం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు.

మీకూ, మాకు తేడా అదే.. కేంద్రంపై లోక్‌సభలో రాహుల్‌గాంధీ ఫైర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు తాము అభయముద్ర గురించి చెబుతుంటే.. ప్రభుత్వం మాత్రం వారి బొటనవేళ్లను నరుకుతామంటోందని వ్యాఖ్యానించారు. ఏకలవ్యుని బొటనవేలు తీసుకుని ద్రోణుడు అతడిని విలువిద్యకు దూరం చేసినట్లే.. ప్రభుత్వం ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తోందనే ఉద్దేశంతో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

'సైన్యంలోకి అగ్నివీర్ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పుడే మీరు దేశ యువత బొటన వేళ్లను నరికేశారు. ఏకంగా 70 పరీక్షల పేపర్ లీకేజీలు జరిగినప్పుడే మీరు దేశ యువత బొటన వేళ్లను తెగగొట్టారు. ఇప్పుడు కూడా మీరు ఢిల్లీ బయట దేశ రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారు. లాఠీచార్జి చేస్తున్నారు. రైతులు మిమ్మల్ని కనీస మద్దతు ధర కల్పించమని కోరుతున్నారు. తమ పంటకు తగ్గ ధర కావాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ మీరు మాత్రం అదానీ, అంబానీలకు లాభాలు కట్టబెట్టి రైతుల బొటన వేళ్లను నరికేశారు' అని రాహుల్ గాంధీ సభలో ఘాటు వ్యాఖ్యలు చేశారు.

'మేం దేశ ప్రజలకు అభయముద్ర గురించి చెబుతున్నాం. భయం వద్దు, ధైర్యంగా ఉండాలంటూ అభయమిస్తున్నాం. మీరు మాత్రం వారి బొటన వేళ్లను నరికేస్తాం అంటున్నారు. మీకూ, మాకు ఉన్న తేడా అదే' అని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. రాహుల్‌గాంధీ ప్రసంగిస్తున్నంత సేపు కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరుస్తూ కనిపించారు. శుక్రవారం తొలిసారి లోక్‌సభలో ప్రసంగించిన ప్రియాంకాగాంధీ కూడా ప్రభుత్వ తీరును ఎండగడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

అల్లు అర్జున్ విడుదలపై ఎమ్మెల్యే దానం కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, డిసెంబర్ 14:టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ విడుదలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అల్లు అర్జున్ జైలు నుంచి విడుదల అవడంతో.. ఆయనకు న్యాయం జరిగిందన్నారు. అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం కొంత బాధ కలిగించిందన్నారు.అల్లు అర్జున్ ప్యాన్ ఇండియా హీరోనే కాదు ప్రపంచ హీరో అని దానం అన్నారు. ఆయన మాకు బంధువు కూడా అవుతారు.

అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడంతో విచారం వ్యక్తం చేశాను. మొత్తానికి బెయిల్ దొరకడం సంతోషకరం. అల్లు అర్జున్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు గుర్తింపు తెచ్చారు. ఆయన సినిమాలను ప్రపంచ వ్యాప్తంగా ఆదరిస్తున్నట్లు మీడియా ద్వారా తెలిసింది. ఏదేమైనప్పటికీ అర్జున్ అరెస్ట్ కావడం దురదృష్టకరమైన సంఘటనగా నేను భావిస్తున్నానని దానం నాగేందర్ వ్యాఖ్యానించారు.

ఉద్యమం నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తాం.. స్పష్టం చేసిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, డిసెంబర్ 14:ఉద్యమం సమయం నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తామని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి దేశపతి శ్రీనివాస్, మాజీ ప్రభుత్వ సలహాదారు రమణాచారి, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, జూలూరి గౌరీ శంకర్, ఆయాచితం శ్రీధర్, తేలు విజయ, దేవీప్రసాద్, కవులు, కళాకారులు హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్పు, తెలంగాణ అస్థిత్వం తదితర అంశాలపై జాగృతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కవిత. అనంతరం కవిత మాట్లాడుతూ మన సంస్కృతిపై దాడి జరుగుతుంటే ప్రతీ ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ తల్లిపై ప్రేమ లేదని.. కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి రూపం మార్చారన్నారు.

తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను చూస్తే తెలంగాణ సమాజాన్ని చూసినట్లుంటుందని.. అందరం కలిస్తేనే ఒక అందమైన బతుకమ్మ అవుతుందన్నారు. అందరం కలిస్తేనే అందమైన సమాజం అవుతుందన్న సందేశం ఇచ్చేది బతుకమ్మ అని.. అలాంటి బతుకమ్మ తెలంగాణ తల్లి చేతిలో లేకపోతే తెలంగాణ సమాజంలో స్నేహశీలత, సుహృద్భావం ఎలా కనిపిస్తుంది ? అంటూ ప్రశ్నించారు. మన అస్థిత్వాన్ని దెబ్బతీసే ధైర్యం ఎవరికీ లేదని.. కానీ, అలాంటి ప్రయత్నాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అవసరం మనకు ఉందన్నారు. ఉనికి, సంస్కృతిపై దాడి జరుగుతుంటే మాట్లాడకపోతే చరిత్ర మనల్ని క్షమించదన్నారు. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ పునర్నిర్మాణంలో రేవంత్ రెడ్డి ఎక్కడా లేరన్నారు. తెలంగాణ పునర్నిర్మాణ సమయంలో రేవంత్ రెడ్డి కేసీఆర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర చేశారని.. ఉద్యమకాలంలో ఉద్యమకారులపై తుపాకీ ఎక్కిపెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని గుర్తు చేశారు.

ఉద్యమ సమయంలో నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తామని.. ఒక చేతిలో జొన్నకర్ర, మరొక చేతిలో బతుకమ్మ ధరించిన తెలంగాణ తల్లి వైభవంపై పద్యాలు, కవితలు రచించి పున్నకాలు జాగృతి తరఫున వెలువరించనున్నట్లు పేర్కొన్నారు. పిల్లలు వాడే నోట్ బుక్స్, రైటింగ్ ప్యాడ్స్ అన్నింటిపై తెలంగాణ తల్లిని ముద్రించి పిల్లలకు ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. తెలంగాణ తల్లికి ఆరాధనతో కార్యక్రమం మొదలుపెట్టే సంప్రదాయాన్ని ఇక ముందూ కొనసాగిస్తామన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాలను గ్రామ గ్రామానా ప్రతిష్ఠించే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బతుకమ్మ అగ్రవర్ణాల పండుగ అన్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం రేవంత్ రెడ్డి రూపొందించి.. ఆవిష్కరించిన విగ్రహానికి కాంగ్రెస్ మాతగా నామకరణం చేస్తూ తీర్మానం చేశారు.

యూపీఐ చెల్లింపుల్లో మైలురాయి.. 11 నెలల్లో రూ.223 లక్షల కోట్ల పేమెంట్స్..!

న్యూఢిల్లీ, డిసెంబర్ 14:యూపీఐ లావాదేవీల్లో కీలక మైలురాయి రికార్డైంది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ నెలాఖరు వరకూ 15,547 కోట్ల లావాదేవీలు జరిగితే రూ.223 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ శనివారం 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా పోస్టు చేసింది. 'భారత్ ఆర్థిక వ్యవస్థ డిజిటల్ పేమెంట్ విప్లవం దిశగా ప్రయాణిస్తోంది. 2024 జనవరి-నవంబర్ మధ్య 15,547 కోట్ల లావాదేవీల్లో రూ.223 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. ఇది భారత్ ఆర్థిక వరివర్తనపై ప్రభావం చూపుతుంది' అని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా కూడా యూపీఐ పేమెంట్స్‌కు ప్రాముఖ్యత పెరుగుతున్నదని పేర్కొంటూ చఈతినిఓతినిజవజీతీఖీవలతివలి 2024 అనే హ్యాష్ ట్యాగ్ జత చేసింది.

ప్రస్తుతం ఏడు దేశాల్లో యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ దేశాల్లోనూ యూపీఐ చెల్లింపులు జరుగుతున్నాయి. ఇది భారత్‌లో పెరిగిపోతున్న డిజిటల్ పేమెంట్స్ ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది. మొబైల్ ఫోన్ల ద్వారా వ్యక్తులు, వ్యాపారుల మధ్య రియల్ టైం లావాదేవీల దిశగా డిజిటల్ చెల్లింపుల పరివర్తన సాగుతోంది. 2015లో ఆర్బీఐ మద్దతుతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) ప్రారంభించారు. యూఐడీఏఐ చైర్మన్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ నందన్ నిలేకని సారధ్యంలోని కమిటీ.. దేశంలో సమర్థవంతమైన డిజిటల్ చెల్లింపుల ఫ్రేమ్ వర్క్ స్థాపించాలని ప్రతిపాదించింది. తదనుగుణంగా యూపీఐ ఏర్పాటు జరిగింది.

గ్రామస్థాయిలో న్యాయసేవల విస్తరణ.. సునీత

నిజామాబాద్, డిసెంబర్ 14:చట్ట పరిజ్ఞానాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉన్నదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. గ్రామస్థాయిలో న్యాయ సేవలు విస్తరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తెలిపారు.

జిల్లాలో శనివారం నిర్వహించిన లోక్ అదాలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల మాట్లాడుతూ.. కోర్టులలో ప్రభుత్వం పై దాఖలైన సివిల్ భూనష్ట పరిహార దవాలలో ఒక సామ ర న్యపూర్వక పరిష్కారం దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. ఒక మోటారు వాహన ప్రమాద నష్టపరిహార దావాలో గో డిజిట్ జనరల్ ఇన్సూ రెన్స్ కంపనీ లిమిటెడ్ వారితో, బాధితులతో సంప్రదిం పులు జరిపి రాజీపద్దతిన పరిష్కరించి ఒక కోటి 25 లక్షలకుగాను లోక్ అదాలత్ అవార్డు జారీ చేయడం చాలా గొప్ప విషయంగా ఆమె అభివర్ణించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందడం వలన బాధిత కుటుంబానికి ఆర్థిక తోడ్పాటును కల్పించగలిగామని జిల్లా జడ్జి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్న రుణ గ్రహీతలు లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం వలన వారికి.బ్యాంకులకు ఆర్థికలబ్ది చేకూరి దేశప్రగతి బాటలు వేసిన వారుకాగలరని ఆమె అన్నారు. రెండు నెలలకు ఒకసారి పెద్దఎత్తున నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌లతో పాటు ప్రతి రోజు లోక్ అదాలత్ నిర్వ హిస్తు కక్షిదారులకు అందు బాటులో న్యాయసేవ లు అందించడం జరుగుతున్న దని ఆమె వివరించారు.

నేరాలను నియంత్రణకు ప్రతిపౌరుడు సహకరించాలి..

నేరాలను నియంత్రణకు ప్రతిపౌరుడు పోలీస్ పాత్ర నిర్వహించాలని డిప్యూటీ పోలీస్ కమిషనర్ బస్వారెడ్డి అన్నారు. మహిళల పట్ల సత్ప్రవర్తన కలిగి ఉండాలని, మద్యం సేవించి మోటారు వాహనాలు డ్రైవ్ చేయ రాదని ఆయన కోరారు. అదనపు జిల్లా కలెక్టర్ అంకిత్ కుమార్ మాట్లా డుతూ పాతకాలంలో గ్రామం లో పంచాయతీ ఉండి పరిష్కరించే విధానం ఉండే దని నేడు చట్టబద్ధత కలిగిన లోక్ అదాలత్ లు రాజమార్గంలో ఇరుపక్షాల మధ్య సయోధ్య కుదిర్చి వివాదాలను పరిష్కరిస్తున్నాయని తెలిపారు. మధ్యవర్తిత్వంను మరింత ప్రోత్సహించి కక్షిదారులు వారి కేసులను పరి ష్కరించుకునే విధంగా శ్రమిద్దామని ఆయన అన్నారు.

అనంతరం మోటారు వాహన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి పవార్ గజేందర్ తరపున ఆయన భార్య కుమారులు, కుమార్తె కలిసి ఉమ్మడిగా వేసిన మోటారు వాహన నష్ట పరిహార దావాలో వారి తరపున న్యాయవాది చిన్యా నాయక్, గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపనీ న్యాయవాది సదానంద్ గౌడ్ లతో సంప్రదింపులు జరిపి రాజీపద్దతిన కోటి 25లక్షల రూపాయలకు గాను లోక్ అదాలత్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జిలు కుష్బూ ఉపాధ్యాయ్, గోపికృష్ణ, చైతన్య, హరి కుమార్, శ్రీనివాసరావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లోనూ ప్రస్తావించిన నిధులు కాగితాలకే పరిమితమయ్యాయి

–బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్

హైదరాబాద్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బడ్జెట్ లోనూ ప్రస్తావించిన నిధులు కాగితాలకే పరిమితమయ్యాయని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ విమర్శించారు.బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్.కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చింది. ఇచ్చిన హామీలు ఏవీ అమలు కావడం లేదన్నారు. బడ్జెట్ లోనూ ప్రస్తావించిన నిధులు కాగితాలకే పరిమితమయ్యాయని,గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిధులను దారిమళ్లిస్తోందని ఆరోపించారు.రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులు అధ్యయనం చేసేందుకు తనిఖీల పేరుతో తూతూమంత్రంగా రాష్ట్ర మంత్రులు మూకుమ్మడిగా బయల్దేరారని ఏద్దేవ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం 8 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోంది. సంక్షేమ వసతి గృహాల్లో ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత దొడ్డుబియ్యాన్ని స్వాధీనం చేసుకుంది..? సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.కాంగ్రెస్ పాలనలో గురుకులాలు నరకకూపా లుగా మారిపోయాయి. మొన్నటికి మొన్న వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆహారం వికటించి తొమ్మిదిమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. నాణ్యమైన భోజనం పెట్టాలని డిమాండ్ చేస్తే.. కాంగ్రెస్ మంత్రులే మో ఫుడ్ పాయిజన్ ఘటనల వెనుక కుట్ర దాగి ఉందంటూ ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు.రాష్ట్రంలో హాస్టళ్లు, గురుకులాల్లో అనేకమంది అభశుభం తెలియని విద్యార్థులు అస్వస్థతకు గురవ్వడం, అనారోగ్యం పాలవ్వడం, ప్రాణాలు కోల్పోవడం.. ఇలాంటి ఘటనలతో ఆవేదన కలుగుతున్నది.రాష్ట్రంలో గురుకులాల్లో తప్పిదాలను సరిదిద్దుకోకుండా చోద్యం చూస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ వైఖరితో మాసబ్ ట్యాంక్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో నిధుల్లేకుండా వెలవెలబోతున్నది. విద్యార్థుల కోసం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల సంఖ్యను పెంచుతామంటూ హామీలు గుప్పించిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. టార్గెట్లేమో వందలు.. అమలు మాత్రం పదుల సంఖ్యలోనా..? అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం కింద విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే నిరుపేద విద్యార్థులకు రూ. 20 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తామని రేవంత్ ప్రభుత్వం ప్రకటించిందని,. అయితే దరఖాస్తుల స్వీకరిస్తున్నా లబ్దిదారులను ఎంపిక చేయడం లేదన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులేమో అప్పులైసి పిల్లలను విదేశాల్లో విద్యను అభ్యసించేందుకు పింపించగా, ఆర్థిక భారంతో సతమతమవుతున్నరు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, సమస్యలపై ప్రత్యేక సెషన్ నడిపి, మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు.ఎస్సీ, ఎస్టీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు. ఎస్సీ కార్పొరేషన్ కు రూ. 1000 కోట్లు, అత్యంత వెనుకబడిన తరగతుల వారికి రూ. 400 కోట్లు, గిరిజన సబ్సిడీ పథకాలకు రూ. 300 కోట్లు కేటాయిస్తామని.... ఖర్చు చేసింది అరకొర మాత్రమే. నన్నారు. సరిపడా నిధులతో మైనార్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు జరగలేదు. మైనార్టీల సంక్షేమ బడ్జెట్ ను రూ. 4 వేల కోట్లకు పెంచి విద్య, ఉపాధి కల్పనతో పాటు ఆర్థిక ఉద్ధరణ, సాధికారతకు తోడ్పాడుతామని చెప్పి, తీరా మాట నిలుపుకోలేదని, అంబేద్కర్ అభయహస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తామన్నరు. ఇంతవరకు ఏ ఒక్కరికీ ఆర్థిక భరోసా కల్పించలేదన్నారు.

మాదిగ, మాల, ఇతర ఎస్సీ ఉప కులాలకు కొత్తగా 3 ఎస్సీ కార్పొరేషన్ల ఏర్పాటు చేసి, ప్రతీ ఏడాది ఒక్కో కార్పొరేషన్ కు రూ. 750 కోట్ల నిధులు కేటాయిస్తామని డిక్లరేషన్ లో చేర్చింది. ఇంతవరకు నిధులు విడుదల చేయలేదన్నారు. తుకారాం ఆదివాసి కార్పోరేషన్, సంత్ సేవాలాల్ లంబాడా కార్పొరేషన్, ఎరుకుల కార్పొరేషన్ల ఏర్పాటు చేసి, ప్రతి ఏటా ఒక్కో కార్పొరేషన్ కు రూ.500 కోట్ల నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక ఆ మాటే మరిచింది. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు పదవ తరగతి పాస్ అయితే రూ. 10 వేలు, ఇంటర్ పాసైత

విద్యార్థుల ఉన్నతి కోసమే కామన్ డైట్.. ఉప ముఖ్యమంత్రి భట్టి

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు
-విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు
-40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంపు
-5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం
-గురుకులాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపు

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 14 : రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఉప

ముఖ్యమంత్రి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బ్యాండ్ మేళాలు, వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు.

ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని డిప్యూటీ సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మానవ వనరులే రాష్ట్రంలో బలమైన వనరులని, వీరి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థుల పై ఆధారపడి ఉంది, విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా ప్రజా ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకుందన్నారు.

ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

పిల్లలు బాగా చదువుకొని విజయం సాధించాలని, విద్యార్థులు విజయం సాధిస్తే ప్రభుత్వం చాలా సంతోష పడుతుందన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌళిక వసతులు అంశంలో గత పది సంవత్సరాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగక పోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని, వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15రోజుల్లో నివేదిక తెప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి వీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందన్నారు.

అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీనివల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని, ఖజానాపై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.

విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు రూ.5వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో వారిని ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రతి పేదవాడికి సమీకృత గురుకులాల్లో అడ్మిషన్స్ దొరికే వరకు అవసరమైన పాఠశాలల నిర్మాణం చేస్తామన్నారు. బోనకల్ మండలం లక్ష్మీపురం వద్ద యంగ్ ఇండియా సమీకృత విద్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేశామని, త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామన్నారు. గురుకులాలకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించినా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడా లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యాపకులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో వ్యవహరించాలని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పిల్లలకు సౌకర్యాలు బాగా ఉన్నాయని తెలిపారు. గురుకులాల్లో పదవ తరగతి తర్వాత ఇంటర్ విద్య మాత్రమే ఉంటుందని, డిప్లోమా వంటి కోర్సులు కూడా ఉండేలా చూడాలని ఆమె ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహారావు, ఆర్.సి.ఓ., ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికే 'లోక్ అదాలత్'

-వేములవాడ జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయి

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): రాజీపడు కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని, రాజీయే రాజమార్గమని వేములవాడ జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయి అన్నారు. శుక్రవారం వేములవాడ కోర్టులో ఏర్పాటు చేసిన జాతీయ మెగా లోక్ అదాలతో పాల్గొని రాజీపడు కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏళ్ల తరబడి వివిధ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్న కక్షిదారులు లోక్ అదాలత్ ను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ రాజీపడదగిన అన్ని క్రిమినల్ సివిల్ కేసులు, బ్యాంకు కేసులు, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులను లోక్ అదాలత్ లో సామరస్య పూర్వకంగా కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిపి పుప్పాల భాను కృష్ణ, లోక్ అదాలత్ మెంబర్స్ నాగుల సత్యనారాయణ, నక్క దివాకర్ న్యాయవాదులు పిట్టల మనోహర్,గొంటి శంకర్, బొడ్డు ప్రశాంత్ కుమార్, బొడ్డు గంగరాజు, సర్పింగరావు,బొజ్జ నరేష్ ,నాగేం ద్రబాబు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

స్టార్ మా సరికొత్త సీరియల్ "నువ్వంటే నా జతగా"

హైదరాబాద్ డిసెంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్);స్టార్ మా సపరివారంలో సరికొత్తగా ఒక సీరియల్ వచ్చి చేరుతోంది. పేరు "నువ్వంటే నా జతగా". మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకు తగినట్టుగా ఇంట్లో అందరికీ నచ్చేలా భిన్నమైన అంశాలను అందించడం స్టార్ మా ప్రత్యేకత. ఈసారి అందిస్తున్న కథ ప్రతి తరాన్నీ కనెక్ట్ చేయబోతోంది "నువ్వంటే నా జతగా". ప్రేమతో సాధించలేనిది ఈ ప్రపంచంలో ఏదీ ఉండదని రుజువు చేయడానికి వస్తున్న కథ ఇది. ఈ కథ అనుబంధానికి ఓ కొత్త నిర్వచనం. ప్రేమకి ఓ విలక్షణమైన వివరణ. సంప్రదాయానికి, సంస్కృతికి ఎంతో విలువ ఇచ్చే ఒక అమ్మాయికి; గాలికి తిరిగే కుర్రాడికి మధ్య ఒక అనుకోని మూడుముళ్ల బంధం ఈ కథకి మూలం. ఈ నెల16 నుంచి.. రాత్రి 9.30 గంట లకు ఈ ధారావాహిక ప్రారంభం కాబోతోంది. ప్రేమ ఉన్నచోట కోపం ఉంటుందనే ఒక ప్రాథమిక సూత్రానికి, ప్రేమ ఉంటే తప్పుని దిద్దాల్సిన బాధ్యత కూడా ఉంటుందనే మౌలికమైన ఆదర్శాన్ని "నువ్వంటే నా జతగా" సీరియల్ కథ చూపించబోతోంది.దానికి దృశ్యరూపమే "నువ్వంటే నా జతగా" సీరియల్. ఈ నెల16 నుంచి.. రాత్రి 9.30 గంటలకు ఈ ధారావాహిక ప్రారంభం అవుతోంది. మిస్ అవ్వకండి. మీరు చూడండి.

గురుకులాల్లో ప్రభుత్వం నాణ్యమైన భోజనం అందిస్తోంది

-ప్రభుత్వ విల్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-న్యూ కమాన్ డైట్ ప్రారంభించిన ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): నేటి నిజం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి గురుకులాల్లో ప్రభుత్వం నాణ్యమైన భోజనం అందిస్తోందని ప్రభుత్వ విల్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ స్కూల్ (గర్ల్స్ మానాల)లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేషపెట్టిన న్యూ కమాన్ డైట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, బియ్యం కూరగాయలను పరిశీలిం చారు. అనంతరం పాఠశాలలో కామన్ డైట్ మెనూను ప్రారంభించారు.

కొత్త డైట్ ప్రారంభం అనంతరంవిద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి సరదాగా నృత్యాలు చేశారు.

అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురుకులాల్లో చదువుతున్న ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు, ఎమ్మెల్యేలు హాస్టల్ లలో సందర్శిస్తున్నారన్నారు.

గురుకులాల్లో చదువుతున్న 8 లక్షల మంది బలమైన ఆహారం అందించాలని, నిపుణులైన డాక్టర్ ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకాల్లో ఒకే రకమైన డైట్ ను నేడు ప్రారంభం చేయడం జరిగిందని, రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణంలో నేడు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.గత 10 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయిందని, మన ఇంట్లో పిల్లలకు ఏ విదంగా ఆహారం అందిస్తున్నామో ప్రజా ప్రభుత్వంలో గురుకులల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందజేయడం జరుగుతుందన్నారు.

ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలు దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సాహం అందించాలని సూచించారు.

పాఠశాలలోనే 15 మంది విద్యార్థులకు ఒక గ్రూపుగా తీసుకొని వారి ఏ సబ్జెక్టుల వారీగా రివ్యూలు నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తుందన్నారు.

గతంలోనే ఐటిఐలను ఏటీసీలుగా అప్డేట్ చేయడం జరిగిందని, త్వరలోనే 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.మన ప్రాంతంలో రుద్రంగి మండల కేంద్రానికి నూతన ఏటీసీ సెంటర్ మంజూరు చేయడం జరిగిందని,

ఏటీసీల్లో చదివిన విద్యార్థులకు భవిష్యత్తులో స్కిల్స్ పెంపొందించడంతోపాటు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. గురుకులాల్లోని వంట గది, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులను సరిగా పట్టించుకోకుండా బాధ్యత రహితంగా ప్రవర్తిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

ప్రజా ప్రభుత్వంలో గురుకులాల్లోని పిల్లలను తమ ఇంటి పిల్లలుగా భావించి వారికి పోష్టికారమైన ఆహారం నాణ్యమైన భోజనం అంద చేయడం జరుగుతుందని వివరించారు.

అంద చేయడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.

పుస్తకాలు డ్రెస్ లు సమయానికి అందిస్తున్నామని,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచమన్నారు.

గతంలో మూడు నుంచి ఏడవ తరగతి వరకు 950 డేట్ చార్జీలు ఉండగా నేడు 1330గా ,8 నుండీ 10 వ తరగతి వరకు 1100 ఉండగా నేడు 1540, ఇంటర్ నుండీ పీజీ వరకు 1500 ఉండగా నేడు 2100 చేయడం జరిగిందని,గతంలో ఉన్న కాస్మోటిక్ చార్జీలను మూడు నుంచి ఏడవ తరగతి వరకు కాస్మోటిక్ చార్జీలు 55 ఉండగా నేడు 175గా ,8 నుండీ 10 వ తరగతి వరకు 75 ఉండగా నేడు 275 కు పెంచడం జరిగిందని తెలిపారు.రాబోయే కాలంలో ఆరోగ్యంగా ఉంటూ మానసికంగా బలంగా ఉంటూ తెలంగాణ అభివృద్ధిలో మీరంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని,

ప్రభుత్వం రాగానే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నామన్నారు.

ఇప్పటి వరకూ 120 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి, సీఐ వీరప్రసాద్, తాసిల్దార్ మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్ ఇప్ప పుల్ల అజయ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో గ్రూప్-2 పరీక్షకు ఏర్పాట్లు పూరి

-గ్రూప్-2 పరీక్షకు (16) కేంద్రాల్లో (5885) మంది అభ్యర్థులు
-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, డిసెంబర్ 14: శనివారం, మెదక్ జిల్లాలో గ్రూప్ టు పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, మెడికల్ కిట్, బయోమెట్రిక్ పరికరాలు, సీసీ కెమెరాలను పర్యవేక్షించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తరగతి గదుల్లోని బెంచీలపై అతికించిన హాల్ టికెట్ ల నంబర్ లను అత్యంత జాగ్రత్తగా, సక్రమంగా ఉండే విధంగా సరిచూసుకోవాలన్నారు.అలాగే బ్లాక్ బోర్డుపై అభ్యర్థుల సీటింగ్ వివరాలు, పరీక్ష కేంద్రాల ముందు సూచిక వివరాల వంటి అంశాలపై సంబంధిత అధికారులను సూచనలు చేశారుఅభ్యర్థులు తికమక పడకుండా పరీక్ష కేంద్రాన్ని సూచించే విధంగా ఫ్లెక్సీ, బ్యానర్ లను సరైన విధంగా ఏర్పాటు చేయాలన్నారు.ఈ నెల 15, 16వ తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు నాలుగు పేపర్ల వారీగా ఈ పరీక్ష జరగనుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం (5855) మంది అభ్యర్థులు (16) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. మెదక్ నియోజకవర్గంలో 11 పరీక్షా కేంద్రాలకు గాను 3,769 విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, నర్సాపూర్ నియోజకవర్గంలో 03 సెంటర్లకు గాను 1511 మంది, తూప్రాన్ లో 02 సెంటర్లకు గాను 575 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు.నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. పరీక్ష సమయానికి పోలీస్ సెక్యూరిటీ పగడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు.అభ్యర్థులకు ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. అలాగే గ్రూప్-2కు హాజరయ్యే అభ్యర్థులందరికీ జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ కీలక సూచనలుఅభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు.హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు.పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు.అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9908696575 టోల్ ఫ్రీ నంబరులో సంప్రదించి, వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

అయ్యప్ప స్వామికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ఆరట్టు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని, స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై అయ్యప్ప స్వామి దీవెనలుండి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడిపంట బాగుండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ కొండ దేవయ్య, సభ్యులు కొండ నరసయ్య, కొండ కనకయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని హాస్టల్లో ఒకే తరహా భోజనం

-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 14: (నేటినిజం ప్రతినిధి): నేటి నిజం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి వేములవాడ పట్టణంలోనిప్రభుత్వానికి చెందిన అన్ని హాస్టళ్లలో విద్యార్థులందరికీ ఒకే తరహా భోజనం అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న న్యూ కమాన్ డైట్ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ స్కూల్(గర్ల్స్ మానాల) లో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, బియ్యం కూరగాయలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో కామన్ డైట్ మెనూ ను ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సరదాగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురుకులాల్లో చదువుతున్న ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు ,ఎమ్మెల్యేలు ఈరోజు హాస్టల్ లలో సందర్శిస్తున్నారని వివరించారు.

గురుకులాల్లో చదువుతున్న 8 లక్షల మంది బలమైన ఆహారం అందించాలని నిపుణులైన డాక్టర్ ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు చేసుకుంటున్నా మని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకాల్లో ఒకే రకమైన డైట్ ను నేడు ప్రారంభం చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

మన ఇంట్లో పిల్లలకు ఏ విదంగా ఆహారం అందిస్తున్నామో ప్రజా ప్రభుత్వంలో గురుకులల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సాహం అందించాలని కోరారు.

పాఠశాలలోనే 15 మంది విద్యార్థులకు ఒక గ్రూపుగా తీసుకొని వారి ఏ సబ్జెక్టుల వారీగా రివ్యూలు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తుందన్నారు. గతంలోనే ఐటిఐ లను ఏటీసీలుగా అప్డేట్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. త్వరలోనే 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు.

విద్యార్థులను సరిగా పట్టించుకోకుండా బాధ్యత రహితంగా ప్రవర్తిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

ప్రజా ప్రభుత్వంలో గురుకులాల్లోని పిల్లలను తమ ఇంటి పిల్లలుగా భావించి వారికి పౌష్టికారమైన ఆహారం నాణ్యమైన భోజనం అంద చేయడం జరుగుతుందని వివరించారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచామని వెల్లడించారు.

గతంలో మూడు నుంచి ఏడవ తరగతి వరకు రూ. 950 డైట్ చార్జీలు ఉండగా, నేడు రూ. 1330గా ,8 నుంచి 10 వ తరగతి వరకు రూ.1100 ఉండగా నేడు రూ. 1540, ఇంటర్ నుండీ పీజీ వరకు రూ. 1500 ఉండగా నేడు రూ.2100 ప్రభుత్వం పెంచిందని తెలిపారు.

గతంలో ఉన్న కాస్మోటిక్ చార్జీలను మూడు నుంచి ఏడవ తరగతి

వరకు కాస్మోటిక్ చార్జీలు 55 ఉండగా నేడు 175గా ,8 నుండీ 10 వ తరగతి వరకు 75 ఉండగా నేడు 275 కు పెంచడం జరిగిందన్నారు.

రాబోయే కాలంలో ఆరోగ్యంగా ఉంటూ మానసికంగా బలంగా ఉంటూ తెలంగాణ అభివృద్ధిలో మీరంతా భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వం రాగానే 2 లక్షల రూపాయల రుణమాఫీ